TIGHT BINDING

UNIVERSAL
LIBRARY
OU_204342
UNIVERSAL
LIBRARY

# శ్రీ రామాంకితము

*

వైదేహీసహితం సురద్రుమతలే
హైమే మహామంటపే
మధ్యే పుష్పక మాసనే మణిమయే
వీరాసనే సుస్థితమ్
అగ్రే వాచయతి ప్రభంజనసుతే
తత్త్వం మునిభ్యః పరం
వ్యాఖ్యాతం భరతాదిభిః పరివృతం
రామం భజే శ్యామలమ్.

*

సర్వస్వామ్యములు
చింతా దీక్షితులుగారివి

తెనాలి : రజత
ముద్రాయంత్రము

# ఇందులో వచ్చే పాత్రలు

| | |
|---|---|
| మతంగుడు | మహాముని |
| హనుమంతుడు | సుగ్రీవుని బంటు |
| చాతకముని | సాధకుడు |
| శ్రీరాముడు | |
| లక్ష్మణుడు | |
| శబరి | మతంగుని శిష్యురాలు |
| ఇర్రి | సవరకన్య |
| చిలకలు | |
| కోకిలలు | |
| నెమళ్ళు | ఇర్రి శిష్యులు |
| హంసలు | |

*

# నాటకములో భాగాలు

ఉపదేశము

సాధన

పరివర్తనము

నిరీక్షణము

సిద్ధి

# ఉపదేశము

రామాయ రామభద్రాయ, రామచంద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ, సీతాయాః పతయే నమః

[మతంగమహామునివనము. అందులో ఆశ్రమము. చుట్టూ పెద్దవీ చిన్నవీ చెట్లు. చెట్ల నల్లుకొని తీగలు. అన్నిటికీ వాడనిపువ్వులు. చెట్లమధ్య కుటీరము. ఆకుటీరముచూరుకు కట్టిన తడికాషాయవస్త్రములు. కుటీరములో కృష్ణాజినములూ వ్యాఘ్రాజినములూ కనుపిస్తున్నవి. అరుగుమీద కమండలమూ రెండుమూడుదండములూ పడి ఉన్నవి. వాటి కెదురుగా కుటీరముముందు ఒక నెగడులోకర్రలు కాలుతూ పొగ వస్తున్నది. కుటీరముకు కుడిపక్క ఇంకో చిన్న పూరిగుడిసె. వెనుక చెట్లమధ్యనుంచి సముద్రపునీరు అవుపిస్తున్నది. దూరముగా ఆకాశము నిర్మలముగా కనిపిస్తున్నది. కుటీరములకు రెండు పక్కలా కొండలు ఏటవాలుగా ఉన్నవి. వాటిపక్క చెట్లూ పెద్దపెద్దరాళ్లూ ఉన్నవి. రాళ్లమీద కోతులు ఆడుకొంటున్నవి.

కుటీరానికి ముందు పంపాసరస్సు. దానికి తూర్పుగా ఋష్యమూకపర్వతము. పర్వతముమీదినుంచి సూర్యు డప్పుడే ఉదయిస్తున్నాడు. సూర్యుని పసుపుకిరణాలు పంపాజలము మీదా కుటీరముల మీదా పడ్డవి.

కుటీరముల ముందుభాగ మంతా అలికి ముగ్గులు పెట్టిఉన్నది. అక్కడ శబరి నిలబడి ఉన్నది. ౮౦ సంవత్సరములవయ స్సుండ

వచ్చు. తల సగము నెరసింది, జట్టుకట్టి ఉంది. ఆ పుట్టుజుట్టు నడినెత్తి మీద ముడి వేసుకొన్నది. మొలచుట్టూ కృష్ణాజినము చుట్టు కొన్నది. మెడలో రుద్రాక్షమాల వేసుకొన్నది. ఒళ్ళు పటిమ తగ్గుతూ ఉన్నట్లుంది. నల్లని శరీరము, కోల మొగము. మొగము బెంగ సూచిస్తున్నది. శబరిముందు విభూతిబుర్రలూ రుద్రాక్షమాలలూ కావిధోవతులూ కమండలంబుర్రలూ దండాలూ ఉన్నవి. ఇంటిముందున్న నెగడిలోకి పుల్లలు తోసి అరుగుమీద దండములూ కమండలములూ తీసుకొంటూ]

శ బ రి

అయ్యో, అయ్యో, ఎలాగ బతకడం! విడిచిపెట్టి ఎలాగ బతకడం! ఇక గడియకో అరగడియకో వస్తుంది కాబోలు విమానం! విమానం వచ్చాక – అమ్మయ్యో! వచ్చాక–వచ్చాక–నే నెలాగ బతకడం!

[శబరి గబగబా కృష్ణాజినాలు చుట్టపెట్టి కట్టలుగా కట్టడం రుద్రాక్షమాలలు వేరువేరుగా చిక్కుపడకుండా ఉంచడం మొదలైనపనులు చేస్తుంది]

తపస్సు అయింది కాబోలు వస్తున్నారు గురువుగారు! ఆయన వస్తువు లన్నీ ఆయనకు వప్పచెప్పాలి. అయ్యో, ఈవేళ ఇంత మందమతి వచ్చిం దేమిటినాకు? అప్పుడే సూర్యోదయ మయింది. ఇంకా దర్భలూ పువ్వులూ తేనేలేదు.

[ తూర్పుగా గబగబా నడుస్తూ వెళ్ళుతుండగా మతంగముని పెద్దకుటీరములోనుంచి బయటికి వస్తాడు. అతడు ముసీలి పండు. తెల్లటిజడలజుట్టు నడినెత్తిమీద ముడి వేసుకొన్నాడు. తెల్లటి పొడుగాటిగడ్డం రెండుపాయలు తీసి మధ్యకు ముడి వేశాడు. కాషాయ వస్త్రం ఒకటి కట్టుకొన్నాడు. ఇంకోటి కప్పుకొన్నాడు. నల్లని శరీరము. ముఖములోనుంచి బ్రహ్మవర్చస్సూ, కళ్లలోనుంచి సాత్విక తేజస్సూ, బయటికి వస్తున్నవి. చేతివేళ్లకు దర్భాంగుళీయా లున్నవి. పాంకోళ్లమీద నడుస్తున్నాడు. చిరునవ్వుతో శబరిని చూచి నెగడు ముందు నిలబడి ]

మ తం గు డు

శబరీ, శబరీ, ఎక్కడికి వెళ్లుతున్నావు?

[ శబరి కంగారుపడి వెనక్కు వచ్చి మతంగుడికి సాష్టాంగ నమస్కారము చేసి ]

శ బ రి

స్వామీ ! స్వామీ! అపరాధం వచ్చింది. దర్భలూ పువ్వులూ . . .

మ తం గు డు

లే, లేచి నిలుచో; ఈవేళతపస్సు చెయ్యడం అయిందన్నసంగతి మరిచావు. ఈవేళతో నాకూ నీకూ సరి. ఈఆశ్రమం . . .

శ బ రి

[ లేచి నిలుచుండి చేతులు జోడించుకొని ]

అవును స్వామీ! మందమతిని. ఈవేళ వెళ్లుతా రనే మీవస్తువు లన్నీ చేర్చి మూటలు కట్టి.

మ తం గు డు

[ మీసం గడ్డం మధ్యనుంచి నవ్వుతూ ]

అయ్యో, వెర్రితల్లీ; నేటికి నాతపస్సు ఫలించింది. ఇంకో అరగడియకు నా వనాన్నీ ఈనాఆశ్రమాన్నీ నీకు వప్పచెప్పి వెళ్లుతున్నాను గదా! ఇంకా పువ్వులూ దర్భలూ ఎందుకూ.

శ బ రి

[ నోరు తెరిచి శూన్యదృష్టితో మతంగుని చూచి ]

స్వామీ! స్వామీ! [ అని మోకాట బడుతుంది ]

మ తం గు డు

[ దగ్గరకి వచ్చి లేవదీసి తల తడుముతూ ]

ఇంత దిగు లెందు కమ్మా వెర్రితల్లీ!

శ బ రి

స్వామీ! చిన్నప్పటినుంచీ మీపూజకు పువ్వులు కోయడంవల్ల నావేళ్లు కాయలు కాచినవి. దర్భలు కోయడంవల్ల చేతులు కాయలు కాచినవి. నెగళ్లకు కర్రలు మోయడంవల్ల బుజాలు కాయలు కాచినవి.

ఇక మిమ్మల్ని చూడకుండా ఉంటే నాకళ్లు కాయలు కాయవా?

మతంగుడు

నీపరిచర్య నాహృదయాన్ని ఆకర్షించింది. గురువులకు పరిచర్య చేసేవారికి ఇష్టసిద్ధి కలగకుండా ఉంటుందా అమ్మా!

శబరి

నాభక్తికి ఇంతవరకూ మీరే లక్ష్యము. ఇప్పుడు నాకటువంటిలక్ష్యము లేకపోతే నేను జీవించగలనా?

మతంగుడు

అటువంటిలక్ష్యము నీకు చూపకుండా వెళ్లనులే!

శబరి

అమ్మో! వద్దు నా కితరలక్ష్యాలు వద్దు. నాకు మీ సన్నిధానమే స్వర్గము. మిమ్మల్ని విడిచి ఒకక్షణమైనా ఉండలేను.

మతంగుడు

[ రుద్రాక్షమాల ఒకటి కుడిచేతితో తీసుకొని ఇటూఅటూ తిప్పి చూస్తూ ]

ఎన్నిమార్లు నీకు చెప్పలేదు భౌతికవస్తువులమీద మోహము పెట్టుకో రాదని స్త్రీస్వభావాన్ని జయించ లేకపోతివి గదా అని వగస్తున్నాను.

శ బ రి

[భయముతో] మీరు సంతోషముగా ఉన్నప్పుడు మీకు నేను వగపు తెచ్చిపెట్టి అపచారము చేస్తున్నానా! స్వామీ! మనస్సు దిటవు చేసుకొంటున్నాను. కాని

మ త ం గు డు

[ఉత్సాహము చూపుతూ] కాని?

శ బ రి

భౌతికవస్తువు లన్నారు. నాకు భౌతికవస్తువులమీద కోరిక లేదే! మిమ్మలిని అందులో కలుపుకోవడం న్యాయమా?

మ త ం గు డు

ఇప్పుడు నే నయ్యాను. రేపు ఇంకోటి కావచ్చు.

శ బ రి

నాయిష్టదైవతము కారా మీరు?

మ తం గు డు

నామీద భక్తి కొద్దీ ఈరీతిగా అంటున్నావు కాని నీయిష్టదైవతము వేరు. నాద్వారా నీయిష్టదైవతము సిద్ధించవచ్చు.

శ బ రి

[ సందేహముతో ]

నాయిష్టదైవతము వేరా? వేరా? పోనీ వేరైతే నేమి? మీసన్నిధానంలోనే ఉండి నాయిష్టదైవాన్ని నే పొందరాదా? మీతో రా రాదా నేను?

మ తం గు డు

నీభక్తి యింకా ఫలించ లేదు శబరీ! సగంమట్టుకు మాత్రం నీప్రయాణ మైనది; మగిలినసగం పూర్తి చేస్తేనే కాని......

శ బ రి

ఎలాగ చెయ్యడం?

మ తం గు డు

ఇక్కడ నీ వొక్కర్తెవూ ఉండి.........

శ బ రి

అమ్మయ్యో! ఉండలేను, ఉండలేను! స్వామీ, రక్షించవా?

మ తం గు డు

ఏమిటి ఈ పామరత్వము శబరీ! ఇంతకాలమూ నీవు చేసిన సాధన యీరోజున మంటకలుపుతావా?

శ బ రి

నేను మీతో రా లేకపోతే బతికేసాధనం......

మ తం గు డు

ఆలాగ అడుగు, చెప్పతాను—ఇంతవరకూ నీవు పరిచర్య చేస్తూ ఉండడమువల్ల నీమనోభీష్టము సిద్ధించడానికి అవకాశము కలిగింది. పామరత్వము విడిచి ఇకముందు కూడా భక్తి శ్రద్ధలతో, పాటుపడితే మోక్షము నీ కరి చేతిలోదే అవుతుంది.

శ బ రి

గురువుగారిఆజ్ఞ నాకు అనుల్లంఘనీయము కదా!

మతంగుడు

నన్నెడబాయడంవల్ల నీకు విచారము కలుగగూడదు సరికదా, సంతోషం పొంగి పొరలాలి.

శబరి

నా హృదయము విశాలమైతే మీకూ నాయిష్టదైవతముకూ అందులో చోటుండవచ్చు గదా!

మతంగుడు

సరే, కాని నేనే నీహృదయమంతా ఆక్రమిస్తున్నానిప్పుడు. అంచేత నీయిష్టదైవతానికి చోటుండదు. కాబట్టి నేను వెళ్ళుతున్నప్పుడు సంతోషము చూపిస్తూ నన్ను దిగబెట్టవలసి ఉంటుంది. తరువాత......

శబరి

సరే, విచారము దిగమింగుకొన్నాను. మీకు సమ్మతమైన విధముగానే ఆచరిస్తాను. కాని......

మతంగుడు

పరార్థముకై ఆత్మార్పణము చేయడములో నీవు అగ్రగణ్యవన్నమాట ఎరుగుదును......

శ బ రి

కాని..........

మ తం గు డు

నీహృదయము బోధ పడ్డది. నావనము నీవు కనిపెట్టుకొని ఉండు. ఈఆశ్రమము యథావిధిగా ఉంచు. నేను లేకపోయినా ఉన్నట్టే నీహృదయము గ్రహిస్తుంది. అయినా......

శ బ రి

సరే స్వామీ!

మ తం గు డు

అయినా, నాఆర్ద్రవల్కలములూ నారుద్రాక్షలూ నాదండకమండలములూ నాఅజినములూ నీవశము చేస్తున్నాను. వాటివల్ల నీకు సంతృప్తి కలగవచ్చు.

శ బ రి

శిష్యులకు గురువు లెంతప్రియులో వారియిష్టవస్తువులు కూడా అంతప్రియములే కదా!

మ తం గు డు

ఇక నీవు ఇక్కడ చేయవలసిన పని సంగతి చెప్తాను విను.

శ బ రి

స్వామీ! తమ రాజ్ఞ యిచ్చినవిధంగా ప్రవర్తిస్తాను. కాని ఆపనులకు అంతరాయాలు కలుగుత వేమో?

మ తం గు డు

ఏలాగు?

శ బ రి

అప్పు డెప్పుడో వాలి దుందుభిని చంపి ఆ మృతకళే బరము స్వామివారి ఆశ్రమములో పడవేసి శాపము పొందినాడు.

నేను ఆడుదానను, ముసలిదానను, ఆత్మసామర్థ్య మెరుగనిదానను.........

మ తం గు డు

ఇకముందు అట్టిపనులు జరుగకుండా రక్షచేస్తున్నాను.

శ బ రి

మృగభయము, రాక్షసభయము, కిరాతభయము.

మ తం గు డు

నీయిష్టము లేనిదే ఎవ్వరూ ఇక్కడికి రాలేరు.

మృగాదులు నీకార్యాలకు తోడ్పడుతవే కాని అంతరాయాలు కల్పించవు. ఇక విను.........

శ బ రి

సావధానను స్వామీ!

మ తం గు డు

ఇంతకాలాన నన్నేరీతిగా కొలుస్తున్నావో ఆరీతిగా నీయిష్టదైవాన్ని కూడా కొలవాలి శబరీ!

శ బ రి

మనస్సులోనా స్వామీ?

మ తం గు డు

మనోవాక్కాయాలతో.

శ బ రి

నాయిష్టదైవతం ఎవరో నాహృదయం కనుక్కోలేకుండా ఉంది స్వామీ.

మ తం గు డు

నీమనస్సులో ఎప్పుడూ ఒక్కటేమూర్తి నిలవాలి. ఒక్కమూర్తినామమే నీ ఎప్పుడూ నాలుకపై నివసింప

చేయాలి. ఒక్కమూర్తినిగురించే నీవు సకలకార్యములూ ఆచరించాలి.

శ బ రి

ఇంతవరకూ వీూవిషయములో సంచరిస్తున్నట్లేనా?

మ తం గు డు

అంతకన్న వెయ్యిరెట్లు భక్తితో ఆవేశముతో!

శ బ రి

ఎవరిని గురించి స్వామీ?

మ తం గు డు

సర్వకాలసర్వావస్థలయందూ ఒక్కటేపని. నిలుచున్నప్పుడు పండుకొన్నప్పుడు భుజించేటప్పుడు మాటాడేటప్పుడు.........

శ బ రి

మేలుకొన్నప్పుడు నిద్రించేటప్పుడు కలగాంచేటప్పుడు ...............

మ తం గు డు

జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలలో ఒక్కటేమూర్తి,

ఒక్కటే ధ్యానము, ఒక్కటే కోరిక, ఒక్కటే పరమావధి.

శ బ రి

ఎవరు నాయిష్టమూర్తి దేవా!

మ తం గు డు

ప్రకృతి యిచ్చే సౌందర్యమంతా ఆమూర్తికే ధారపొయ్యాలి. మానవహృదయంలో ఉండేమాధుర్యమంతా ఆమూర్తికోసమే వెచ్చించాలి. శరీరంలో ఉన్నఓపిక అంతా ఆమూర్తిపూజకే వినియోగించాలి.

శ బ రి

ఆదివ్యమూర్తి యెవరు స్వామీ?

మ తం గు డు

లోక మంతా నీవు వశం చేసుకోవాలి. నీమూర్తికి నీవు వశం కావాలి.

శ బ రి

ప్రేమామృతం చల్లితే వశం కాని దేమిటి? అలాగే లోకాన్ని వశం చేసుకొంటాను. కాని నాదివ్యమూర్తి పేరు చెప్పారు కారు.

మతంగుడు

లోకమంతా నీకు ఒక్కస్వరూపమై ఉండాలి. ఆస్వరూపము ఈదివ్యమూర్తి. లోకానికి ఆమూర్తి నీలో గోచరము కావాలి.

శబరి

నేను విద్యావిహీనురాలను. నవరదానను. నాకు సాధ్యమేనా స్వామీ యీపని?

మతంగుడు

నీవు నాశిష్యురాలవు. అన్నిటికన్న మిందు! నీకు సాధ్యము కానిదేది?

శబరి

ఎవరు నాయిష్టదైవతము నామనోహరమూర్తి నాప్రణయలక్ష్యము? సెలవియ్యరా స్వామీ?

మతంగుడు

నాకు పరిచర్య చేయడంవల్ల కాయలు కాచిన నీ చేతులు నీమూర్తిని పూజించడానికి సముచితములు. నాకోసము నీకళ్లు కాయలు కాయవు. నీమూర్తి కోసము నిరీక్షించడమువల్ల నీకళ్ళు కాయలు కాయాలి.

శ బ రి

ఎవరు నాయిష్టదైవతము స్వామీ?

మ తం గు డు

నిరీక్షణములో విసుగుండరాదు. ఆశలో విచార ముండరాదు. అప్పుడు ఆదివ్యమూర్తి నీకు ప్రత్యక్ష మవుతాడు.

శ బ రి

ప్రత్యక్షమే! ఎంత అదృష్టవంతురాలను! ఎవరు నాది వ్యస్వామి దేవా! నాహృదయం వారిపరిచర్యకై అప్పుడే తొందరపడుతున్నది.

మ తం గు డు

అయితే విను. సాధురక్షణము చేయడానికీ, దుష్ట శిక్షణము చేయడానికీ పరమేశ్వరుడు భూమిమీద అవత రిస్తూ ఉంటాడని చెప్పినాను! జ్ఞాపకమున్నదా ?

శ బ రి

జ్ఞాపకము లేకేమి? పదవతారములచరిత్ర కర్ణరసా యనముగా విన్నదాననే.

మ తం గు డు

ఎనిమిదో అవతారపురుషుడు ఉదయించినాడు.

శ బ రి

ఏమిపుణ్యం! ఏమిపుణ్యం! నాజీవితకాలంలో అవతారపురుషుడు! ఎక్కడ? ఎప్పుడు? ఎవరు ?

మ తం గు డు

అయోధ్యలో. ఇరవైయెనిమిదివత్సరము లైనది. దశరథమహారాజుకు కౌసల్యాదేవికి ముద్దులకొడుకై అవతరించినాడు శ్రీమన్నారాయణమూర్తి.

శ బ రి

ఎంతటిపుణ్యపురుషులో వారు- భగవంతుని పొత్తిళ్ళలో పెట్టుకు ముద్దాడ గలగడానికి !

మ తం గు డు

ఆమహాపురుషుని శరీరకాంతి ఆకాశము! కన్నుల తేజము సూర్యచంద్రులు. అతనినవ్వులలో నక్షత్రపుతళుకులు. ప్రకృతి అతని విగ్రహములో ప్రతిఫలిస్తున్నది. అతనిదక్షిణబాహువులో అమృతమూ, హాలాహలమూ కూడా కలవు.

శ బ రి

హాలాహాలమే !

మ తం గు డు

దుష్టుల కది హాలాహాలము, శిష్టుల కమృతము.

శ బ రి

ఆపరమపురుషుని పేరు ?

మ తం గు డు

లోకాతీతు డైనపరమాత్మ పాంచభౌతిక శరీరము ధరించి వచ్చినాడు.

శ బ రి

ఆమహాపురుషుడే నాయిష్టదైవతము. నాహృదయ మాయనకోసము అప్పుడే తొందరపడుతున్నది.

మ తం గు డు

పధ్నాలుగుసంవత్సరములు వనవాసము చేసి పితృవాక్యపరిపాలనము చేయదలచినాడు.

శ బ రి

ఏంతకష్టము! ఎందుకోసమో అవతారపురుషునకీ కష్టములు ?

మ తం గు డు

సర్వమూ నీకు ముందుముందు తెలియగలదు. ఆయన నీకోసము వచ్చి నీ అభీష్టము నెరవేరుస్తాడు.

శ బ రి

నాయిష్టదైవతాన్ని ఎలా ఆరాధిస్తానో గదా! ఎలా ఆదరిస్తానో గదా !

మ తం గు డు

అతనిస్మరణం నీవెప్పుడైనా మరచినా నాఉపదేశ క్రమము తప్పినా......

శ బ రి

గురువుగారి ఆజ్ఞ ఎన్నడైనా యీ సేవకురాలు మరిచిందా !

మ తం గు డు

అతనిపవిత్రనామమే నీకు శరణము. వింటవా? ఆ మహామహుని పేరు శ్రీరాముడు.

శ బ రి

[ఉత్సాహముతో నవ్వుతూ గంతులు వేస్తూ]

శ్రీరాముడు శ్రీరాముడు శ్రీరాముడు

మ తం గు డు

శ్రీరామనామస్మరణము ఎల్లప్పుడూ చేస్తూఉంటే శ్రీ రామచంద్రుడే నీకు ప్రత్యక్ష మవుతాడు.

శ బ రి

గురువుగారికి నామీద ఎంత అనుగ్రహము !

మ తం గు డు

ఇప్పుడు ఆమహారాజు చిత్రకూటము ప్రవేశించినాడు.

శ బ రి

నిరీక్షిస్తాను ఆమహాత్ముని దివ్యసందర్శనార్థము, స్వామీ !

మ తం గు డు

మరవరాదు సుమా, చింతనమూ సేవా–

శ బ రి

నాహృదయముపైన ఆదివ్యనామము అచ్చుగుద్దినట్లు అయింది అప్పుడే స్వామీ; మీఉపదేశ ప్రభావముచేత !

మ తం గు డు

శ్రీరామపాదసేవ చేసినపిమ్మట నాదగ్గరకు స్వర్గానికి రాగలుగుతావు శబరీ !

శ బ రి

చిత్తము స్వామీ! ఉపాసనామార్గము నాకు చూపరా స్వామీ !

మ తం గు డు

శభరీ! శ్రీరామనామోచ్చారణకు మించిన మంత్రము లేదు. శ్రీరామచరణసంస్మరణానికి మించినపూజ లేదు. కాబట్టి ఆలా చెయ్యి. పునశ్చరణమరవకుమా !

శ బ రి

నాతండ్రి! నాతండ్రి! పునశ్చరణ మరవను స్వామీ! మరవను. మీరు నాకిచ్చిన ఈఆధారాన్ని వదిలిపెట్టి నే నేమి కావలసినది? శ్రీరామచరణములు తప్ప నాకు ఈ లోకములో కావలసిన దింకేమున్నది స్వామీ ?

మ తం గు డు

అదుగో వస్తోంది విమానం. శబరీ వెళ్ళుతాను.

[ మతంగుడు మొకరించినశబరితలపై చేతు లుంచి ]

నీఅభీష్టము నెరవేరును। శబరీ, అని ఆశీర్వదించును.

[ కనులు మినుమిట్లు గొలిపే విమానము భూమికి దిగును. మతంగుడు అందులోకి ప్రవేశించును. శబరి ఆతడు ఎక్కేటప్పుడు బయట విడిచినపాదుకలు చేతితో ఎత్తి ముద్దుపెట్టుకొని శరీరమును వాటితో తాకి విమానములో పెట్టును. ]

వెళ్ళొస్తా, శబరీ. మరిచిపోకుమా నా ఉపదేశము!

శ బ రి

చిరకాలపరిచయమువల్ల కలిగినప్రేమకు ఎడబాటు..
.........

మ తం గు డు

చూడు, శబరీ. నేను యాగము చేసిన స్థలము లన్నీ మారకుండా ఒక్కమోస్తరుగా ఉంటవి సుమా!

శ బ రి

చిత్తము.

మ తం గు డు

నా తపోమహిమ కోల్పోవు. నేను స్నానము చేయడానికి తెప్పించిన సప్తసాగరములూ నీ వున్నంతవరకూ ఇక్కడనే ఉంటవి. నా తడిబట్టలు నీ వున్నంతవరకూ ఆరీతిగానే ఉంటవి.

ఈనాడు ఏరీతిగా ఈవనములో పుష్పములూ చిగుళ్ళూ ఉన్నవో ఆరీతిగానే నీవు ఇక్కడ ఉన్నంతవరకూ ఉంటవి. అవి వాడవు రాలవు.

శ బ రి

చిత్తము స్వామీ! వాటిని నేనెప్పుడూ చూస్తూ ఉంటాను.

మతంగుడు

నేను నీహృదయానికి గోచరుడనే శబరీ! కాని నీహృదయం శ్రీరామమూర్తిది సుమా. (విమానము పైకి లేచును)

శబరి

వెళ్ళుతున్నారా, నామహాస్వామీ!

[విమానము ఆకాశానికి క్రమక్రమముగా లేచును. శబరి రెప్ప వేయకుండా దానికేసి చూస్తూ కన్నీరు కార్చును.]

మతంగుడు

వెళ్ళుతున్నా నమ్మా! నా వెర్రితల్లీ! శబరీ!

శబరి

మహాస్వామీ! మతంగమహామునీ! అప్పుడే వెళ్ళిపోతున్నారా?

మతంగుడు

(ఆకాశముమీద విమానములోనుంచి)

దిగడు శబరీ, దిగడు. వెళ్ళుతున్నా దివమునకు! మరిచి పోకుమీ!...శ్రీరామచంద్రుడు.

శబరి

[విమానముకేసి చూస్తూ]

శ్రీరామచంద్రుడు. శ్రీరామచంద్రుడు.

(విమానము అదృశ్యమయ్యేవరకూ దానివైపే చూచి చూచి అది అదృశ్య మయిన తరువాత కూడా అటే చూస్తూ చేతులు జోడించి)

నా మహాస్వామి, నా మహాస్వామి, శ్రీరాముడు, శ్రీరాముడు. నమస్కారము స్వామీ!

శ్రీరాముడు.

[తెర పడును.]

# సా ధ న

# ౨

[ పంపాసరస్సుకు దక్షిణముగా ఉన్నఋష్యాశ్రమము సమీపమున ఉన్నబయలు. పచ్చనిగడ్డి అంతటా మొలిచి ఉన్నది. బయలుకు ఈశాన్యముగా ఋశ్యమూక పర్వతశృంగములు కనబడుతున్నవి. చుట్టూ అడవి దట్టముగా ఉన్నది. బయలుకు వాయవ్యముగా మతంగవనము. పంపాతటముమీద ఉన్న ఆశ్రమములో చాతకముని కూర్చుని సరస్సులో ఈదే బాతులవేపే చూస్తున్నాడు. రుద్రాక్షమాల తిప్పుతున్నాడు. కాని అతనిధ్యాన మంతా సరస్సుమీదే ఉంది.

బయలులో ఒకసవరకన్య ఆడుకొంటూ ఉంది. పేరు ఇర్వి. పద్ధెనిమిది సంవత్సరములవయస్సు. మెడలో గురివెందగింజలదండ లున్నవి. తలలోనూ చెవులలోనూ అడవిపువ్వులు పెట్టుకొన్నది. ఒకబట్ట మొలకు చుట్ట బెట్టుకొన్నది. ఒకచిన్న ఉత్తరీయము భుజము మీదనుంచి వేళ్ళాడుతున్నది. సందెడుజుట్టు పిరుదులు దాటి వేళ్ళాడుతున్నది. నల్లనిశరీరపు నిగారింపులు. వసంతకాలపు కానన శోభ ఆమెలో ప్రతిబింబిస్తున్నది. జింకల కున్నచురుకుదనము ఆమెకు కద్దు. ఆమెకళ్ళు యౌవనమదమును వెళ్ళగ్రక్కుతున్నవి. తీక్షైన

అందమైనశరీరము. గుండ్రని నవ్వుమొగము. ఆమెతో హనుమంతుడు ఆడుకొంటున్నాడు. ఇరవైసంవత్సరముల వయస్సు. బలమైన కండలుదేరిన శరీరము. సూక్ష్మదృష్టి. ఎర్రనిశరీరము. అందమైన ఎర్రనిముఖము. చిన్నకళ్ళు. పెద్దచెక్కిళ్లు. నూనూగుమీసాలు. దట్టిబిగించినట్లు పంచ కట్టుకొన్నాడు. అర్ధచంద్రాకృతి గలకర్ర ఒకటి వెనకవైపున తగిలించుకొన్నాడు. అది అతనిఆయుధము. తలపైన నల్లనిజుట్టు ముడి వేసుకొన్నాడు. ]

శ బ రి.

ఆ! చూశావా, చూశావా, పిక్కిరీలు! పిక్కిరీలాట ఆడుతున్నావు.

(అనిఆతనిచెయ్యి పట్టుకొన్నది.)

హ ను మ ం తు డు

[చులాగ్గా చెయ్యి వదలించుకొని]

నే నేం పిక్కిరీ లాడుతున్నాను?

శ బ రి

ఎప్పుడూ నువ్వు పిక్కిరీలే. ఇన్నేళ్లబట్టీ చూస్తున్నాగదా!

హ ను మ ం తు డు

నీ వోడిపోతే పిక్కిరీలు, నేనోడిపోతే న్యాయమున్నా అవునా ?

ఇ ౦ద్రి

(హనుమంతుని ఒక లెంపకాయ కొట్టి)

కోతీ ! (అని పారిపోవును.)

హ ను మ ం తు డు.

( ఆమె వెనుక పరుగెత్తుకు వెళ్ళి ఒకచేత్తో ఎత్తి బుజంమీద పెట్టుకు వస్తాను. )

పెంకెపిల్లవు అయిపోతున్నావు సుమా నువ్వు!

ఇ ౦ద్రి

( పెనుగులాడుతూ )

వదులు, నన్ను వదులు.

హ ను మ ం తు డు

అల్లరి చెయ్య నంటే వదులుతాను.

ఇ ౦ద్రి

అల్లరి చెయ్యను, వదులు.

హ ను మ ం తు డు

అబద్ధం ఆడనంటే వదుల్తాను.

ఇ ౦ద్రి

అబద్ధ మంటే ఏమిటి ?

హ ను మ ం తు డు

[ఇంద్రిని కిందికి దింపి వేలు ఆడిస్తూ]

అబద్ధం ఆడవు కదా!

ఇంద్రి

నువ్వు పాడయిపోతున్నావు సుమా హనుమా!

హ ను మ ం తు డు

నిన్ను ఆనల్లటి పెద్ద ఏనుగుకు అప్పచెప్పాతాను చెప్పిన మాట వినకపోతే!

ఇంద్రి

నీవు చెప్పినట్లల్లా చేస్తే ఆట లేనే లేదు.

హ ను మ ం తు డు

[నవ్వుతూ] నిన్ను ఆకాశంమీాది కెగరేసి

ఇంద్రి

నన్ను నీఒళ్ళో కూర్చోనియ్యి నీకోసం ఒకమంచి పాట చేశాను. అది పాడతాను.

హ ను మ ం తు డు

కూర్చోనియ్యకపోతే పాడవ్వూ?

ఇంద్రి

పాడను!

హ ను మ ం తు డు

(భయపెట్టుతూ)

పాడవ్వూ?

ఇ ర్రి

[భయపడ్డట్లు నటిస్తూ నవ్వుతూ]

పాడకపోతే........పాడను

[అని పరుగెత్తును]

హ ను మ ం తు డు

[[illegible] ఏసి కదలకుండా నిలబడిచూచును]

ఇర్రి! ఇర్రి! ఇలా రా! ఒకమాట చెప్తాను

ఇ ర్రి

[తిరిగివచ్చి చెప్పు అని దక్షిణముగా చూచును. అక్కడ ఒకజింకల మంద చెంగుచెంగున దాటుతూ పరుగెత్తును

చూడు, హనుమా చూడు.........

ఆజింక నా కియ్యవూ! మెరుపు మెరిసినట్లు పరిగెత్తే ఆజింకను నా కియ్యవూ!

హ ను మ ం తు డు

[ఆమెను సమీపించి బుజంమీద చెయ్యి వేసి జింక ఉన్నదిక్కుకు చూస్తూ]

ఆజింకను నీ కిస్తే పాడతావా?

ఇ ర్రి

ఇయ్యవు? హనుమా, ఇయ్యవూ? ఈ గురువింద గింజలదండలు నీమెళ్లో వేస్తాను ఇస్తే!

హ ను మ ం తు డు

పాట పాడుతావా?

ఇ ద్రి

ఎన్నిపాటలుపాడినా, ఎప్పుడూ పాటపాటంటావు?

హ ను మ ం తు డు

కొత్తపా టన్నావు?

ఇ ద్రి

పోతోంది, పారిపోతోంది! పాడతా, పాడతా, దాన్ని పోనియ్యకుండా పట్టి నా కియ్యవు హనుమా, హనుమా, నా కియ్యవూ!

హ ను మ ం తు డు

[ వెనుక భాగాన తగిలించుకొన్న అర్ధచంద్రాయుధాన్ని తీసి గిరున తిప్పి జింకవైపు విసరును. అది వలయాలు తిరుగుతూ రంయి రంయిన పోయి జింకను పడగొట్టి వలయాలు తిరుగుతూ తిరిగివచ్చి హనుమంతుని పాదములదగ్గర పడును. ]

అదుగో, అదుగో, వెళ్ళింది, కొట్టింది కాళ్ళను. వచ్చింది. [అని కర్ర యథాప్రకారం తగిలించుకొనును.]

ఇ ద్రి

[ హనుమంతుని మెళ్ళో చేతులు వేసి మొగము మీద ముద్దుపెట్టి గబగబ పరుగెత్తుకు వెళ్ళి జింకను బుజాలమీద మోసుకు వచ్చును.]

హనమా, ఎంత మంచి జింకో! ఎంత పెద్దదో! దీన్ని నేను పెంచుతాను. పద, పెడదాము, పద, పంపాసరస్సు దగ్గిరికి. దీనికి నీళ్ళ్ళు గడ్డి పెడదాము.

హా ను మం తు డు

[ ఆమెబుజముల మీది జింకను రనబుజాలమీద వేసుకొనును. ఇద్దరూ పంపవైపు వెళ్ళుదురు. ]

ఇర్రీ! పాట పాడు.

ఇ ర్రి

నన్ను ము ద్దెట్టుకుంటే పాట పాడతాను.

హా ను మం తు డు

ఈజింకను నే పట్టుకు వెళ్ళిపోతున్నా. [ అని పోబోవును. ]

ఇ ర్రి

వద్దు హనుమా! హాయిగా ఆగట్టుమీద కూచుని బాతులనూ హంసలనూ చూస్తూ పాడుకొందాము. ఏం, హనుమా, ఏం?

హా ను మం తు డు

ఆలాగేలే పోని!

ఇ ర్రి

మనం ఎప్పుడూ ఈఅడవుల్లో ఆడుకొంటూ ఉంటే ఎంత

బా గుంటుంది హనుమా! నీ వెప్పుడో కాని ఆటకు రానే రావు.

హ ను మ ం తు డు

నే రాకపోతే ఇంకోళ్ళతో ఆడుకోరాదూ?

శ బ రి

ఇంకోళ్ళతోనా! ఇంకోళ్ళతో ఆ ఏమిటి? నీతో ఆడితేనే ఆట అందంగా ఉంటుంది.

హ ను మ ం తు డు

నేను సుగ్రీవుడిబంటును కదా! ఆయన్ని ఎప్పుడూ కనిపెట్టుకు ఉండాలి.

శ బ రి

సుగ్రీవుడూ, వాలీ నీకంటె గొప్పవాళ్ళా?

హ ను మ ం తు డు

కారా మరి?

శ బ రి

కారు. అందరికంటె నువ్వు గొప్పవాడవు. మంచి ఆటలు నాతో ఆడతావు. నిన్ను చూస్తే ఏనుగులూ పెద్దపులులూ పారిపోతవి. నీవే గొప్పవాడవు. నీకంటె గొప్పవా ళ్ళెవ్వరూ లేరు!

హనుమంతుడు.

తప్పు తప్పు, ఇంద్రి; అలాగ అనకూడదు.

ఇంద్రి

నన్ను చూస్తే నీకు సరదాగా ఉండదూ హనుమా !

హనుమంతుడు

నువ్వు పసిపిల్లవు.

ఇంద్రి

అంతేనా ?

హనుమంతుడు

చక్కని దానవు !

ఇంద్రి

అంతేనా ?

హనుమంతుడు

మంచి ఆట లాడుతావు.

ఇంద్రి

అంతేనా ?

హనుమంతుడు

నీనాట్యము చూస్తూ నీపాటలు వింటే మతిపోతుంది.

శబరి

నేను లేనప్పుడు నీకు తోస్తుందా, హనుమా?

హనుమంతుడు

ఏమో!

శబరి

నాదగ్గిరికి రావాలని ఉండదూ? నా పాటలు వినాలని ఉండదూ?

హనుమంతుడు

ఇక్కడ ఉన్నప్పుడు నీతోటే ఉండాలని ఉంటుంది. సుగ్రీవుడిదగ్గిరికి వెళ్ళినప్పుడు ఆయన తప్ప ఇంకెవరూ నాకు కనిపించరు.

శబరి

పోనీ గాని హనుమా, రోజూ ఒకమాటు నాతో ఆడుకోడానికి వస్తూ ఉండవూ?

హనుమంతుడు

స్వామి కార్యములు లేనప్పుడు రానుటే ఇంకే!

ఇద్రి

పోనిమ్మా! నీ వెప్పుడూ ఇంతే హనుమా......
పోనీలే! [ అని ఏడ్చును ]

హనుమంతుడు

[ కంగారుపడుతూ ] అయ్యో వెర్రిపిల్లా! ఆమాత్రానికే ఏడుస్తారా?

ఇద్రి

పోని, పోని, నా కక్కర్లేదు, నే నెక్కడికో పోతాను. నే నా చెరువులో పడిపోతాను. నాతో మాట్లాడకు. పో, పో. నా కాజింక అక్కర్లేదు.
[ అని దూరముగా పోవును. ]

హనుమంతుడు

నవరవాళ్ళలో తప్పపుట్టావు నువ్వు. వస్తూంటాలే; రా, ఇలా రా, ఏడవకు.

ఇద్రి

[ దగ్గరకు వచ్చి ఆతని చేతులతో తన కళ్లు నలుముకొంటూ ]
నా కక్కర్లేదు. పోనీలే రాకపోతే.

[ అని అతనిని గబగబ నెత్తిమీద వాలుగ కొట్టి నవ్వి ]
రాకపోతే ఎరగవ్రా!

హ ను మం తు డు

[ నవ్వుతూ ] పెంకెపిల్లా!

[ ఇద్దరూ పంపాతటము చేరుదురు. దూరముగా గట్టుమీద ఆశ్రమములో చాతకముని దుంపలు బుట్టలో పెట్టి తీసుకొనుచుండును. శబరి వారికి సమీపములో నీరు ముంచుకొనుచుండును. ఆవిడ మొలకు కృష్ణాజినము చుట్టిఉన్నది. చేతిలో పెద్దసొరకాయబుర్ర ఉన్నది. దానితో నీళ్లు ముంచుతూ శ్రీరామ, శ్రీరామ, అనుకొనుచుండును. ]

ఇరిణి

చూడు, హనుమా, చూడు. ఆముసలిఅవ్వ ఎవరో నీ వెరుగుదువా ?

హనుమంతుడు

ఎరగ కేమి? ఆవిడ శబరి. మతంగముని పరిచారిక.

ఇరిణి

పోనిద్దూ, అస్తమానం ఆముసలివాణ్ణి కనిపెట్టుకు కూచుంటుంది. పక్షులు లేవు, పాటలు లేవు, ఆటలు లేవు, ఏమీ లేవు ఆవిడకు.

హనుమంతుడు

ఇస్, తప్పా; వినిపిస్తే ?

ఇర్రి

వినిపిస్తే నాకు భయమూ యేమిటి ? జింకను దింప వేమి, అలాగ చూస్తావు. (హనుమంతుడు జింకను దింపును. కాళ్లమీద దెబ్బతగులుటచేత జింక నిలబడ లేక పడుకొనును. దాని పక్కనే ఇర్రి దుఃఖిస్తూ కూర్చుండును. హనుమంతుడు నిలబడి వుండును.

ఇర్రి

కూర్చో హనుమా.

హనుమంతుడు

శబరిలోనుంచి ఏదో దివ్యతేజం బయటికి వస్తోంది చూడూ!

ఇర్రి

పోదూ నీ చెప్పుడూ ఇంతే. (శబరిని పిలుస్తూ) అవ్వోయ్, ఓ అవ్వా! ఏమిటి చేస్తున్నావు అక్కడ?

శబరి

( నీళ్లు నిండినబుర్ర చేత్తో పట్టుకొని వెనక్కుతిరిగి శ్రీరామ స్మరణ చేస్తూ)

ఎవరమ్మా మీరు? (అని నాకిని సమీపించి సొరకాయ బుఱ్ఱ కింద పెట్టి నిలబడి ఉండే మాట్లాడును.) నువ్వటే ఇఱ్ఱి! ఎవరో అనుకున్నాను.—నువ్వు ఎవరు నాయనా?

హ ను మ ం తు డు

నేను హనుమంతుణ్ణి.

శ బ రి

నువ్వటోయి! వాయుదేవుడి కొడుకువా! మీఅమ్మ అంజనాదేవిని నే నెరుగుదును. మేము చిన్నప్పుడు ఆడు కొనేవాళ్ళము. మీఅమ్మా నాన్నా బాగున్నారా నాయనా?

హ ను మ ం తు డు

బాగున్నా రమ్మా.

ఇ ఱ్ఱి

అవ్వా, నా కోపాట చెప్పవూ?

శ బ రి

వెఱ్ఱితల్లీ, చెప్పుతా! విన్నావా నాయనా, దీనపే ఇఱ్ఱి. భగవంతుడు, శ్రీమన్నారాయణమూర్తి, ఇప్పుడు

అయోధ్యలో అవతరించాడట. నాయనా, శ్రీమన్నారాయణమూర్తి సుమా, మనకాలంలో అవతరించడంమాట చెప్పా; అదీ నే ననుకొంటూంట. ఎంతపుణ్యమో కాదూ?

హానుమంతుడు

(భక్తిభావముతో వినమ్రితతో)

శ్రీమన్నారాయణమూర్తి అవతారమే అమ్మా.

శబరి

అవును నాయనా, అవును. విన్నావే ఇద్రీ! విష్ణుమూర్తి అవతారం సమా! శ్రీరామచంద్రమూర్తి శ్రీరాముడు.

హానుమంతుడు

శ్రీరామచంద్రుడా?

ఇద్రి

నే వెళ్ళుతున్నా, హానుమా! రావూ?

హానుమంతుడు

ఎన్నాళ్లైనదమ్మా పరమాత్మ అవతరించి?

శ బ రి

ఇరవైయెనిమిది సంవత్సరాలు నాయనా, ఇరవైయెనిమిది సంవత్సరాలు. ఆకాశమువంటి శరీరము, సూర్యచంద్రులవంటి కళ్ళు, నక్షత్రకాంతివంటి నవ్వూ, శ్రీమన్నారాయణమూర్తి సుమా నాయనా!

ఇం ద్రి

హనుమా, పాట పాడుతాను రావూ?

హ ను మం తు డు

శబరీ, శబరీ, శ్రీరామచంద్రమూర్తి చరిత్ర నాకు చెప్పవూ?

ఇం ద్రి

(చాతకముని కుటీరములోనుంచి సొరకాయబుర్ర తీసుకు వచ్చి దానితో నీళ్లు ముంచుకొని నెత్తిమీద పెట్టుకొని జింకను రెండుచేతులతోనూ ఎత్తుకొని వక్షమున కానించి ఒయ్యారముగా వెళ్లుతూ)
హనుమా, నీకు పాటక్కర్లేదు? నే వెళ్ళుతున్నాలే, నే వెళ్లుతున్నాలే, పాట పాడుకుంటూ వెళ్ళుతాను. నువ్వు కూడా వచ్చి నన్ను దిగబెట్టవూ?

శ బ రి

ఇర్రి, శ్రీమన్నారాయణమూర్తి అవతారచరిత్ర విన్నావుటే? చెప్తాతావిను!

ఇ ర్రి

నాకు పనుందమ్మా, నే వెళ్ళాలి. [హనుమంతునిజూచి] హనుమా, హనుమా, సరేలే, జ్ఞాపక ముంచుకో [అని ఒయ్యారముగా నడిచి పోవును.]

శ బ రి

శ్రీరామచంద్రుడు నాయనా, ఎంతో చక్కనిమూర్తి; నాబంగారుమూట, నారాముడు నాయనా, విన్నావా; శ్రీరాచంద్రమూర్తి! గురువుగారు నాకుచెప్పారు.

హ ను మం తు డు

ఏమని చెప్పారు అమ్మా?

శ బ రి

అయోధ్యలో నాయనా, అయోధ్యలో అవతరించాడు దశరథుడికీ కౌసల్యకీ. నేనే కౌసల్య......... అమ్మో అంతపుణ్యమే! పితృవాక్యపరిపాలనకోసం పద్నా

లు గేళ్ళు వనవాసం చేస్తాడట నాతండ్రి! నాశ్రీరామ చంద్రమూర్తి! విన్నావు నాయనా! ఎంతకష్టమో?

హ ను మం తు డు

పధ్నాలుగేళ్లే శబరీ!

శ బ రి

[ చేతులు తిప్పుకొంటూ ] పధ్నాలుగేళ్లు నాయనా [కంట నీరు పెట్టి ] నాచిన్నతండ్రి అడవుల్లో తిరగాలిట!

హ ను మం తు డు

అమ్మా శబరీ! ఎందుకమ్మా అడవుల్లో తిరగడం?

శ బ రి

పితృవాక్య పరిపాలనకోసం నాయనా!

[కన్నీరు చేతితో తుడుచుకొనును.]

హ ను మం తు డు

అది ఒకవ్యాజము తల్లీ; అవతారకార్యముయొక్క ఉద్దేశ్యము నెరవేరడానికి అది ఒకవ్యాజము. దుష్టశిక్షణ చెయ్యడానికి వనవాసం అవసర మని తోస్తుంది.

శ బ రి

నీవు బుద్ధిమంతుడివి నాయనా! ఆమాట నిజమే అనుకుంటూ; నాకూ ఆలాగే తోంచింది.

హ ను మ ం తు డు

ఇప్పు డెక్కడున్నాడు భగవంతుడు తల్లీ?

శ బ రి

నారాముడు చిత్రకూటంలో ఉన్నాడు నాయనా; నాకన్నతండ్రి,

హ ను మ ం తు డు.

చిత్రకూటంనుంచి ఇంక అరణ్యముకు వెళ్ళుతారు. కాబోలు అవతారపురుషులు.

శ బ రి

ఏమో నాయనా నాకు తెలియదు; విన్నావూ నాయనా; శ్రీరామచంద్రమూర్తి పంపాతీరాన్ని పవిత్రం చేస్తారుట!

హ ను మ ం తు డు

[ఉత్సాహంతో] ఇక్కడకు వస్తారా?

శ బ రి

అవును నాయనా అవును. నా ఆశ్రమానికి వస్తారు. నేను ఆడదాన్ని, ముసలిదాన్ని, ఆయన్ని ఎలాగ ఆరాధించాలో ...... నా రామచంద్రమూర్తికి నామీద కోపంరాదుకదా నాయనా ?

హ ను మ ం తు డు

నీవదృష్టవంతురాలవు తల్లీ ! భగవంతుడికి నీమీద అనుగ్రహమే! ఆగ్రహ మెప్పుడూ ఉండదు.

[దూరంనుంచి చల్లనిపాట వినబడును. ]

శ బ రి

[ఆలకిస్తూ] ఆలాటి పాట వింటే శ్రీరాముడికి సంతోషముగా ఉంటుందా నాయనా?

హ ను మ ం తు డు

అది ఇంద్రి పాట. భగవంతుడికి కావలసినవి పాటలూ పువ్వులూ, పళ్ళూను—భక్తులహృదయాలతోపాటు

శ బ రి

అవును నాయనా, ప్రకృతిలో సౌందర్యం అంతా

ఆయనకు ధారపొయ్యాలి. మానవహృదయంలో మాధుర్యం ఆయనకోసం వెచ్చించాలి.

హనుమంతుడు

అవు నమ్మా, అవును.

శబరి

ముసలిదాన్ని నాకొ పాటలు వస్తునా నాయనా? నా రామచంద్రుడి ఎదుట పాడతాను.

హనుమంతుడు

ఇద్రికి పాటలు చాలా వచ్చు; చిలకలకూ, గోరువంకలకూ, కోయిలలకూ, నెమళ్ళకూ, హంసలకూ, పాటలు నేర్పడం ఇద్రే. ఆమె నీకు పాటలు నేర్పుతుందిలే.

శబరి

ఇద్రికి శ్రీరామచంద్రమూర్తి సంగతి చెప్పు. తప్పకుండా చెప్పు. ఏం?

హనుమంతుడు

చెప్పుతానమ్మా, చెప్పుతా. పక్షు లన్నీకూడా శ్రీరామచంద్రమూర్తిమీద పాటలు, నేర్చుకొంటవిలే.

శ బ రి

ఎంత బాగుంటుంది! శ్రీరాములవారి ఆపాటలు వింటే సంతోషమే కాదు నాయనా; ఆయన ప్రసన్నులవుతారు కాదూ?

హ ను మం తు డు

అవుతారమ్మా, అవుతారు. శ్రీరాములవారిచరిత్ర ఇంకా చెప్పవూ?

శ బ రి

ఆశ్రమంలో ఉన్న పావురాలను పంపించాను నాయనా, ఎప్పటివార్తలు అప్పుడు తీసుకు రమ్మని. శ్రీరామచంద్రమూర్తిగారి వృత్తాంత మంతా అవి తీసుకు వస్తవి, ఎప్పటి కప్పుడు.

హ ను మం తు డు

నాకుకూడా చెప్తూతూ ఉండు తల్లీ!

శ బ రి

అలాగే నాయనా; నీవు నాఆశ్రమానికి వస్తూ ఉండూ! శ్రీరామచంద్రులను ఏవిధముగా ఆరాధించవలసి ఉంటుందో ఆలోచిద్దాము.

హ ను మం తు డు.

తప్పకుండా వస్తాను తల్లీ. నీ వెంతమంచిదానవు. శ్రీరామపూజలో పాల్గొనడము ఎంతో పుణ్యవంతులై తేనే గాని సిద్ధించదు.

శ బ రి

నాయనా, శ్రీరామచంద్రులవారికి నేత్రానందం, కర్ణానందం, దేహసౌఖ్యం, మనస్సౌఖ్యం అన్నీ కలగ జెయ్య గలమా నాయనా!

హ ను మం తు డు.

అమ్మా నీకు తెలియందే మున్నది. భగవంతుడికి భక్తి ముఖ్యము గదా. అదిగో నమ్మా! [ఆకాశమువేపు చూపిస్తూ] తెల్లమబ్బుతునకల్లాగ పావురాలు పల్లటీలు కొట్టుకుంటూ వస్తూ ఉన్నవి.

శ బ రి

[ఆకాశము వేపు చూస్తూ చప్పట్లు కొడుతూ నవ్వుతూ] వచ్చాయా నా చిన్నిపక్షులు, నా పావురాలు, వచ్చాయా రండి, రండి, నా రామచంద్రుడు క్షేమమా?

పా వు ర ము లు.

క్షేమమే తల్లీ! రామచంద్రులవారు చిత్రకూటము నుంచి దండకారణ్యం వెళ్లారు.

శ బ రి

వస్తున్నారా. నాసమీపానికి వస్తున్నారా; తాగండి పంపాజలము తాగండి. ఇంకా చెప్పండి నారామచంద్రులమాట.

పా వు ర ము లు

రామచంద్రుడూ, ఆయనతమ్ముడు లక్ష్మణుడూ, ఆయనభార్య సీతాదేవీ, అరణ్యంలో సంచారం చేస్తున్నారు.

శ బ రి

నాతల్లి నా తల్లి సీతాదేవా? నాతల్లి నాతల్లే! [కంట తడి పెట్టుకొని] నాతల్లికికూడా అడవుల్లో కష్టాలే! నేను వెళ్లి ఎత్తుకొని— అమ్మో గురువుగారు ఆశ్రమం వదల వద్దన్నారు. లక్ష్మణుడా తమ్ముడు?

పా వు ర ము లు

మొదట శ్రీరామమూర్తి పాదములు కడిగి గుహుడు స్వర్ణదిని దాటించాడు.

శబరి

ఏమి పుణ్యం చేసుకున్నాడో మహాత్ముడు! శ్రీరామునివారి పాదప్రక్షాళనభాగ్యం అబ్బింది.

పావురములు

తరువాత భరద్వాజుని సత్కారము పొంది చిత్రకూటము ప్రవేశించి ఉండగా ఆయన సవతితమ్ముడు భరతుడు వచ్చి తిరిగి రమ్మని చెప్పినాడు. రాములవారు రా నన్నారు. తరువాత భరతుడు శ్రీరాములవారి పాదుకలు తీసుకు పోయి వాటికి పట్టాభిషేకము చేసి శ్రీరాములవారిపేర రాజ్యమేలుతున్నాడు.

శబరి

నాతండ్రిపాదుకలు తీసుకువెళ్ళాడా? నాతండ్రి రా నన్నాడా? వెళ్లితే ఎలాగ? మాబోంట్లకు ముక్తి సాధన మేదీ? నాదివ్యమూర్తి ఎంత కరుణామయుడో, ఎంత సత్యవంతుడో!

పావురములు

అరణ్యములో విరాధుని చంపినారు శ్రీరాములు.

శ బ రి

దుష్టశిక్షణ ప్రారంభించారు నాయనగారు. ఇంక మమ్మలిని రక్షించడానికి వస్తారు. వింటున్నావా హను మంతుడా!

హ ను మ ం తు డు

వింటున్నా నమ్మా!

పా వు ర ము లు

చిరకాలంనుంచి తపస్సు చేస్తూ ఉన్నమునిపుంగవు లకు చాలామందికి దర్శన మిచ్చారు. చాలామందిరాక్ష సులను దండిస్తున్నారు.

శ బ రి

అవతారపురుషులు తమకార్యము నిర్వహిస్తున్నారు. ఆయనదక్షిణహస్తములో హాలాహలమూ అమృతమూ ను. వస్తున్నారు. నా కేసివస్తున్నారు. ఏమి చెయ్యడం హనుమా! మనం ఏలాగ ఆరాధించడము?

హ ను మ ం తు డు

భయము లే దమ్మా! నీహృదయముకంటె సౌరభం

కలిగిన పూజాపుష్ప మింకొకటి లేదు. దానిని అప్పుడే శ్రీరాములవారి పాదములపైన పెట్టినావు.

పా వు ర ము లు

తరువాత కొన్నిసంవత్సరాలకు పంచవటికి బయలు దేరి వెళ్ళుతారట.

శ బ రి

వెళ్ళుతారా, నాతండ్రి నాకోసం వస్తారా!

పా వు ర ము లు

అంతే నమ్మా.

శ బ రి

అంతేనా! పోనీలెండి! [వాటిని దువ్వుతూ] వనములో పళ్ళూ గింజలూ తిని పంపాజలము తాగి విశ్రమించి మళ్ళీ వెళ్ళండి. నాతండ్రి వృత్తాంత మంతా నాకు తెచ్చి పెట్టండి.

పా వు ర ము లు

మంచి దమ్మా! [ఎగిరిపోవును]

శ బ రి

హనుమా, నీవింక వెళ్ళి ఇర్రితో చెప్పు. శ్రీరామ చంద్రులవారి వృత్తాంత మంతా చెప్పు సుమా!

హ ను మం తు డు

మంచి దమ్మా! నమస్కారము తల్లీ వెళ్లొతాను.

[నిష్క్రమిస్తుండగా ఇర్రి ప్రక్కనుంచి వచ్చి హనుమంతుని చేతులు గట్టిగా పట్టుకు లాక్కుపోతుంది.]

శ బ రి

[సొరకాయబుర్ర బుజంమీద పెట్టుకొని చాతకముని కూర్చున్నతావుకు వెళ్లి] చాతకమునీ, నే వెళ్లుతున్నా నాయనా! శ్రీరామచంద్రుణ్ణి మరచిపోకుమా!

చా త కు డు

[కాలిఃదుంపలు పైకి తీసి పలుస్తూ ఉండును] మరవను తల్లీ!

శ బ రి

నాయనా విన్నావా, హనుమంతుడు నాకుసహాయం చేస్తా నన్నాడు.

చా త కు డు

హనుమంతుడు వజ్రపుతునక సుమా శబరీ!

శబరి

ఆలాగా ఇంద్రి నాకు పాటలు నేర్పుతుంది సుమా నాయనా!

చాతకుడు

ఇంద్రి ప్రకృతియందుబద్ధ శబరీ!

శబరి

అవు నమ్మా, అవును.

శ్రీరాములవారు దండకారణ్యములో ఉన్నారు. శ్రీరాములవారిని ఎలాగ ఆరాధించడం? శ్రీరాములవారికి ఆకలి వేసినప్పుడు ఏమి పెట్టను? శ్రీరాములవారికి నామీద కోపం రాదు కదా? ఏం చెయ్యను. శ్రీరాములవారిపేరు జపించుకో మన్నారు గురువుగారు! ఆలాగ చేస్తాను.

చాతకుడు

అమ్మా, కుప్పలో పెట్టినదుంప లున్నవి. తీసుకు వెళ్లు.

శబరి

వద్దు నాయనా మరచిపోకుమా, శ్రీరాములవారికి

ఏమి సపర్యలు చెయ్యాలో ఆలోచించి చెప్తా. వెళ్లతా.

[బుజముమీద నీటిబుఱ్ఱ పెట్టుకొని ఆలోచనలో మునిగి ఉండి శ్రీరామస్మరణ చేస్తూ శబరి వెళ్లును]

[తెర పడును.]

# పరివర్తనము

# 3

[ఋష్యమూకపర్వతముదగ్గర ఒకగాతిమీద ఇర్రి కూర్చుని ఉన్నది. ఎదురుగా పంపాసరస్సు కనిపిస్తూ ఉంది. చుట్టూ పెద్దపెద్ద వృక్షాలు, వెనుక చెట్లూ దుబ్బులూ మొలచిఉన్నఋష్యమూకము, ఇర్రి ఇదివరకోలాగ బట్ట కట్టుకొంది. ఉత్తరీయం వళ్లో పడవేసుకొంది. జుట్టు జాగ్రతగా సవరించి ముడివేసుకొంది. జుట్టులో రకరకాల పువ్వులూ పక్షినెరులూ పెట్టుకొన్నది. మెడలో గురివిందదండలూ. రకరకాలపుష్పమాలలూ వేసుకొంది. ఇర్రిభుజంమీద ఒకచిలక కూర్చుని తలలో పువ్వులు ముక్కుతో లాగుతూఉంది. చేతులో గింజలు ఉంచుకొని పక్షులకు చల్లుతూ ఉన్నది. పక్షులు కొన్ని కింద పడ్డగింజలు తింటున్నవి. కొన్ని ఇర్రిచేతులమీద వాలి గింజలు లాగుకొంటున్నవి. పక్షులఆటలు చూస్తూ ఇర్రి, నెమ్మదిగా పాడుకొంటున్నది]

ఇంద్రి

పాడేటిపిట్టలార । రండి వెడదాము
వినువీధిమబ్బుల్లో । కలిసిపోదాము.
మబ్బులోపాటలను । మనచిన్నపాటలను
వియ్య మందింతాము । వేవేగ రండి.

వానచినుకుల వెంట । మరల దిగివద్దాము
దిగివచ్చి చెట్లమీద । దాడుకొందాము.
హనుమానుదేశమా । అందరికీ రాగాలు
హనుమానుకొరకె । మనపాట లన్నీని.

[హనుమంతుడు వెనుకనుంచి వచ్చి పాట వినును]

హ ను మ ం తు డు

దొంగా, దొరికావులే!

ఇంద్రి

[వెనుకకు తిరిగి నిలబడును. ఉత్తరీయం బుజంమీద వేసుకొనును. పక్షులు దూరదూరము పోయి హనుమంతునివేపు వింతగా చూచును]

నాతో చెప్పకుండా నాపాట ఎందుకు విన్నావు?

హనుమంతుడు.

నాతో చెప్పకుండా నమీద ఎందుకు పాటలు పాడావు?

ఇద్రి

ముసలిదానిదగ్గిర కూర్చోక ఇక్కడికెందుకు వచ్చావు?

హనుమంతుడు.

నీదగ్గిరికి నే వచ్చానా మాకొండదగ్గిరికి నీవు వచ్చావా?

ఇద్రి

పోని నాకోసం రాకపోతే, నే వెళ్లిపోతానులే!

హనుమంతుడు

నీకోసమే నీకోసమే నే వస్త! నీకోసం రెండురోజులబట్టి తిరుగుతున్నాను. ఇప్పటికి నీవు దొరికావు.

ఇద్రి

నాకోసం ఎందుకు తిరుగుతున్నావు?

హనుమంతుడు

నీవు పాడేపాట తప్పని చెప్పడానికి

ఇద్రి

పాటకు తప్పేమిటి? ఆముసలివాని సాహసం చేస్తే నీకు మతి పోతోంది.

హనుమంతుడు

జింకపిల్ల ఏదీ? ఎక్కడ దాచిపెట్టావు?

ఇద్రి

నేను వస్తూ ఉంటే నాతో కూడా వస్తానని ఏడ్చింది. కాలు నొప్పి పెడుతుంది రా వద్దని ఇంటివద్ద నిద్ర పోగొట్టి వచ్చాను.

హనుమంతుడు.

పాపం ఇంకా కాలునొప్పి పోలేదూ?

ఇద్రి.

ఊరికే పరుగెత్తి పట్టుకుంటావేమోనని అడిగితే దానికాలు విరగగొట్టావు, నీమూలాన్నే.

హనుమంతుడు.

నేను కొండుతూ ఉంటే ఎందుకు వద్దన్నావు కావు?

ఇంద్రి.

ఎందుకు వద్దన్నాను కానా? ఎందుకు వద్దన్నాను కానా? కోతీ! నీదగ్గిర ఉంటే నీవు చేసేపనులన్నీ మంచి వనే అనిపిస్తుంది నాకు.

హనుమంతుడు

మరి?

ఇంద్రి

నాకేం తెచ్చిపెట్టావు ఇవాళ?

హనుమంతుడు

చెప్పుకో?

ఇంద్రి

పువ్వులూ? పళ్లా.

హనుమంతుడు

కాదు.

ఇంద్రి

నాకు పువ్వు లక్కర్లేదులే.

హ ను మ ం తు డు

ఎంచేత?

శ బ రి

నేను వస్తూ ఉంటే పిట్టలు నన్ను కో అని పిలిచి నా మీద కొమ్మలు ఆడించి పువ్వులు రాల్చాయి.

హ ను మ ం తు డు

నే నేం తెచ్చిపెట్టానో చెప్పుకో లేవ్వూ?

శ బ రి

నేను చెప్పుకోలే నమ్మా! నువ్వు చెప్పు.

హ ను మ ం తు డు

[ఒకరాతిపక్క దాచిన తేనెపట్టె తీసికొనివచ్చి చూపించును]

శ బ రి

ఇలా తే, ఇలా తే, [అని అతని చేతిలోనుంచి లాక్కొనును, ఇద్దరూ ఒకరాతి మీద కూర్చుని ముక్కలుగా చిదిపి తింటూ మాట్లాడుకొంటారు. పక్షు లన్నీ వెళ్లిపోయినవి.]

హ ను మ ం తు డు

ఏమిటి ఆలోచిస్తున్నావు ?

ఇర్రి

నీసంగతే! నీ వాముసలిదాని దగ్గిరికి ఇం కెప్పుడూ వెళ్ళవుగదా! నీకు ఆటలూ పాటలూ అన్నీ చెప్పుతాను!

హనుమంతుడు

శబరి మహాతపశ్శాలిని సుమా!

ఇర్రి

పోదూ, నీమాటల కేమిటి! చూడు ఆమ్రిచెట్టు ఊడలు భూమికి దిగి ఎలాగ వేళ్ళాడు తున్నవో. చెయ్యెత్తి పిలుస్తున్నవి మనను ఉయ్యాల ఊగమని. ఊగుదాం వస్తావా?

హనుమంతుడు

తరువాత ఆడుకొందాంలే. ముందు నే చెప్పే మాట విను.

ఇర్రి

నే వినను. చూడు చూడు ఆ చెట్టుమీద రెండు గువ్వలు కూర్చుని ఎలాగ గుసగుస లాడుకొంటున్నవో!

హనుమంతుడు

నీవు పట్టి అల్లరిపిల్లవు.

ఇ ంద్రి

మనం ఇద్దరం ఆగువ్వల్లాగ ఆకొమ్మమీద కూర్చుని పాటలు పాడుకొందాము! రా! రా హనుమా, రా! రావూ?

హ ను మ ం తు డు

గువ్వల్లా కొమ్మ లెక్కి కూర్చోగలము గాని గువ్వల్లా ఎగరగలమా మనము?

ఇ ంద్రి

నువ్వు ఎగరగలవు కాదూ? సూర్యుణ్ణి ఎగిరి మింగి వెయ్య బోయావు కాదూ చిన్నప్పుడు? నువ్వు ఎగిరితే నన్నుకూడా తీసుకపోతా వన్నమాట!

హ ను మ ం తు డు

నేను చెప్పినమాట వినకపోతే నిన్ను తీసుకు వెళ్లను

ఇ ంద్రి

మింటే తీసుకు వెళ్లుతావా?

హనుమంతుడు

ముందర విను.

ఇంద్రి

ముందర తీసుకు వెళ్లు. చూడు, చూడు హనుమా! ఆమబ్బులో ఆచాతకాలు ఎలాగ దోబూచు లాడు. తున్నవో.

హనుమంతుడు

అయితే ఇంద్రీ. ఒకకథ చెప్పుతాను వింటావా?

ఇంద్రి

ఇప్పుడు కథ లేమిటి? ఆమబ్బులు ఆసూర్యుడు ఆ ఆకాశం, ఆచెట్లు, ఆపక్షులు, లోక మంతా నవ్వుతూ ఉంటే ఆనవ్వు చూచి ఆనందించక కథ లంటా వేమిటి యిప్పుడు?

హనుమంతుడు

ఇంద్రీ ఒక్కప్రశ్న వేస్తాను. సమాధానం చెప్పు, చూతాము?

ఇంద్రి

అడుగు చూతాము?

హ ను మ ం తు డు

లోకంనవ్వు నీ కిష్టమా, నానవ్వా?

ఇ ద్రి

ముందు నీనవ్వు తరవాత లోకంనవ్వూ!

హ ను మ ం తు డు

అవును గదామరి. నానవ్వు నీ కెందు కంతయిష్టం?

ఇ ద్రి

నీవు లోకంకంటె గొప్పవాడవు గనుక.

హ ను మ ం తు డు

నన్ను గొప్పవా డంటూ ఉంట ఎవరు?

ఇ ద్రి

ఎవరో అనడం నాకు లె క్కేమిటి? నేనే అంటు న్నాను.

హ ను మ ం తు డు

సరే నీకు నేను గొప్పవాడినే! నాకుకూడా గొప్ప వాడు ఉండవచ్చు గదా!

ఇంద్రి

నీవే అందరికంటె గొప్పవాడి వంటే మళ్లీనీకన్న గొప్పవా డేమిటి! అయ్యో మందమతా!

హనుమంతుడు

నాకన్న గొప్పవాడింకొక డున్నా డని నాలో నను కోవచ్చును కాదూ?

ఇంద్రి

నీ వెందు కనుకోవడం?

హనుమంతుడు

ఎందుకు అనుకోకూడదూ?

ఇంద్రి

నీవు ఎంతటిమృగాన్నైనా వేటాడగలవు. ఏనుగును తొండముపట్టుకు తిప్పి నేలకు కొట్టగలవు. పర్వతాలూ చెట్లూ పెకలించగలవు. సింహాలనూ పెద్దపులులనూ కలియబడి చంపెయ్యగలవు.

హనుమంతుడు

చాలు ఈపాటి ఏకరువు పెట్టడం. ఇంతకన్న ఎక్కువ

కార్యాలు చెయ్యగలిగితే ఆచెయ్యగలిగినవాడు నాకం
టె గొప్పవాడేనా?

ఇ ర్రి

ఇంతకంటె గొప్పకార్యా లేమిటి?

హ ను మ ం తు డు

సంకల్పమాత్రంచేత లోకాన్ని సృష్టించడం, నాశ
నము చెయ్యడం.........

ఇ ర్రి

అమ్మో! ఇంకా, ఇంకా.

హ ను మ ం తు డు

కొండలు సముద్రాలు చెయ్యడం, సముద్రాలు
కొండలు చెయ్యడం...

ఇ ర్రి

నిజంగా!

హ ను మ ం తు డు

సుఖం కష్టంగా మార్చడం, దుఃఖాన్ని సుఖం
చెయ్యడం...

ఇంద్రి

నే వమ్మను!

హనుమంతుడు

శాశ్వత సుఖాన్ని శాశ్వతయువ్వనాన్ని శాశ్వతజీవనాన్ని నమ్మినవారికి దయచెయ్యడం.

ఇంద్రి

ఆ, అమ్మా అంతా వేళాకోళం.

హనుమంతుడు

ఎప్పుడూ ఆటలే, ఎప్పుడూ పాటలే, ఎప్పుడూ సౌఖ్యమే, ఎప్పుడూ తృప్తే, ఆనందమే......

ఇంద్రి

ఎవ డాగొప్పవాడు చెప్పవు?

హనుమంతుడు

ఎవరో చెప్పుకో?

ఇంద్రి

వాలి.

హనుమంతుడు

కాదు.

ఇర్రి

సుగ్రీవుడు.

హనుమంతుడు

కాదు.

ఇర్రి

వాయుదేవుడు.

హనుమంతుడు

కాదు.

ఇర్రి

అంజనాదేవి.

హనుమంతుడు

కాదు.

ఇర్రి

సూర్యుడు.

హనుమంతుడు

కాదు.

ఇ ర్రి

ఆకాశం.

హనుమంతుడు

కాదు.

ఇ ర్రి

ఇంక నే చెప్పాకోలేను బాబూ! నువ్వు చెప్పు.

హనుమంతుడు

నే చెప్పితే నువ్వు నమ్ముతావా?

ఇ ర్రి

నువ్వు చెప్పితే నే నమ్మనూ?

హనుమంతుడు

అందరికంటే గొప్పవాడు భగవంతుడు.

ఇ ర్రి

భగవంతు డంటే ఎవరు ?

హనుమంతుడు

భగవంతుడు వాలిసుగ్రీవాదులకంటె బలమైనవాడు.

శ బ రి

ఊఁ.

హ ను మ ం తు డు

సూర్యుడూ చంద్రుడూ నక్షత్రాలూ, మబ్బులూ— అన్నీ అతని ఆటవస్తువులు.

శ బ రి

నిజంగా! నిజంగా !

హ ను మ ం తు డు

సముద్రాలూ, పర్వతాలూ, నదులూ అన్నీ అతనివే

శ బ రి

అమ్మో !

హ ను మ ం తు డు

అగ్నికంటె తేజశ్శాలి, హిమవంతునికంటె చల్లని వాడు, పువ్వులకంటె మృదువైన మన స్సతనిది.

శ బ రి

పాటలు పాడతాడా ?

హ ను మ ం తు డు

పక్షు లన్నీ అతనివే. పక్షులకు పాటలు అతను నేర్పి

నవే. నీమనస్సులో ఉండి నీచేత పాటలు పాడిస్తున్నవా డతనే !

ఇర్రి

నామనస్సులో ఎవ రున్నా రమ్మా !

హనుమంతుడు

మంచివాళ్ళ మనస్సులలో అత డెప్పుడూ కాపుర ముంటాడు !

ఇర్రి

నాతో ఆటలు ఆడుతూ పాటలు పాడుతాడా భగ వంతుడు ?

హనుమంతుడు

ఎవరు అతనికోసం ఎదురుతెన్నులు చూస్తూ ఉం టారో వారికి అతను కనిపిస్తాడు.

ఇర్రి

నాకు కనిపించి పాటలు పాడుతాడా ?

హనుమంతుడు

నువ్వు అతనికోసం ఎప్పుడూ కనిపెట్టుకు ఉంటే,

అతనిమీాదే పాటలు కట్టి పాడుతూ ఉంటే, అతన్ని గురించి ఆటలు ఆడుతూ ఉంటే, అతను నీకు కనిపించి నీతో ఆటలు ఆడి పాటలు పాడుతూ ఉంటాడు.

ఇ రి

నీలాగ ఎప్పుడూ సంతోషంగా ఉంటాడా ?

హ ను మ ం తు డు

నాకంటె వెయ్యిరెట్లు సంతోషము నీ కిస్తాడు. ఆయన సంతోషపు ముద్ద.

ఇ ్రి

నీలాగ అందంగా ఉంటాడా ?

హ ను మ ం తు డు

ఆయన సౌందర్యరాశి! ఆయన అందాన్ని ఒక మారు చూస్తే నీవు వదలిపెట్టవన్నమాట.

ఇ ్రి

నీ ఆటలంత బాగా ఉంటాయా అతని ఆటలు?

హనుమంతుడు

అతని కెన్నో ఆటలు తెలుసు. అతనితో ఆటలన్నీ సౌఖ్యప్రదాలే.

ఇంద్రి

నాతో జట్టు కడతాడా?

హనుమంతుడు

చెప్పను కాదూ, నీమనస్సులో ఎప్పుడూ అతన్ని తలుచుకుంటూ ఉంటే నీకు కనిపించి జట్టు కడతాడని,

ఇంద్రి

నిన్ను చూడకపోతే, హనుమా నామనస్సెంతో దిగులుగా ఉంటుంది గదా. ఇప్పుడు నిన్ను మరిచిపోయి అతన్ని తలుచుకుంటూ ఉంటే నాకు దుఃఖం ఎక్కువ కాదూ?

హనుమంతుడు

అతన్ని తలచుకోవడం మొదలుపెట్టావంటే నీకు దిగులు పోయి సంతోషం వస్తుంది.

ఇ ర్రి

మరీ, మరీ, నేను కోపగించి కూర్చుంటే నన్ను ఓదారుస్తాడా నీలాగ ?

హ ను మ ం తు డు

ఒక్కమాట చెప్పుతా విను ఇర్రి. అతను చెయ్యలేనిపను లంటూ లేవు. నేను చాలాపనులు చెయ్యలే నన్నమాట! అతడు ఆడలేనిఆటలు పాడలేనిపాటలు లేవు. అతడు ఎక్కలేనికొండలు; చెట్లు, ఎక్కడా లేవు. అతడు ఈదలేనిసరస్సులూ, సముద్రాలూ లేవు.

ఇ ర్రి

ఆఁ! సముద్రాలు ఈదుతాడా ?

హ ను మ ం తు డు

ఆ, అతడు చెయ్యలేని దేమిటి ?

ఇ ర్రి

నువ్వూ నేనూ ఈపంపాసరస్సు ఈదినట్లు ?

హ ను మ ం తు డు

అంతకంటె బాగానే.

ఇర్రి

అయితే అతన్ని చూపించు అతనితో జట్టు కడతా!

హనుమంతుడు

అతనిమీద పాటలు కట్టి పాడాలి. నీపక్షు లన్నింటిచేతా అతనిమీద పాటలే పాడించాలి.

ఇర్రి

ఆలాగే చేస్తాను,

హనుమంతుడు

అతడు పుణ్యాత్ములకే గాని కనపడడు.

ఇర్రి

నాకు కనపడతాడా ?

హనుమంతుడు

నీవు మంచిదానవైతె, నే జెప్పినట్టు చేస్తే అగుపిస్తాడు.

ఇర్రి

అలాగే చేస్తాను.

హ ను మ ం తు డు

అతడు ఎప్పుడోగాని, మన లోకానికి రానే రాడు.

శ బ రి

ఎప్పుడు వస్తాడు?

హ ను మ ం తు డు

పుణ్యాత్ములతో జట్టుకట్టడానికీ, పాపాత్ములైన రాక్షసులను చంపడానికీ వస్తాడు.

శ బ రి

ఎప్పుడు వస్తాడు?

హ ను మ ం తు డు

ఇప్పుడీలోకంలో ఉన్నాడు.

శ బ రి

ఉన్నాడా, ఉన్నాడా! నాకు చూపించవు హనుమా?

హ ను మ ం తు డు

మనుష్యరూపంతో అవతరించి పుణ్యాత్ముల దగ్గిరికి వస్తున్నాడు.

ఇంద్రి

నా కెప్పుడు చూపిస్తావు ?

హనుమంతుడు

మనకొండలమీదికి ఆయన ఒకర్ని చూడడానికి వస్తాడు.

ఇంద్రి

నన్నేనా ?

హనుమంతుడు

కాదు.

ఇంద్రి

మరి నిన్నా?

హనుమంతుడు

నన్నూ కాదూ.

ఇంద్రి

మరి ఎవరిని?

హనుమంతుడు

శబరిని!

ఇ ద్రి

అముసలిదాన్నా?

హ ను మ ం తు డు

శబరి అతనికోసం నిద్రాహారాలు మాని కనిపెట్టుకు ఉంది.

ఇ ద్రి

శబరితోకూడా జట్టు కడతాడా?

హ ను మ ం తు డు

శబరి గొప్పతపస్విని!

ఇ ద్రి

అంతగొప్పదా?

హ ను మ ం తు డు

అతడు వచ్చినప్పుడు పాటలు పాడుతుంది. అతనికాళ్లు తనకన్నీళ్లతో కడుగుతుంది. అతనికి తనహృదయాన్ని కానుకగా సమర్పిస్తుంది.

ఇ ద్రి

శబరికి పాటలు వచ్చునా?

హనుమంతుడు

నీవు నేర్పుదువు కాని!

ఇ్రి

నేనా?

హనుమంతుడు

నీవు నేర్పితే నీకూ శబరికీకూడా కనిపిస్తాడు.

ఇ్రి

నేను నేర్పుతాను అలా గయితే.

హనుమంతుడు

నీపక్షులనుకూడా తయారు చేస్తావా?

ఇ్రి

అలాగే.

హనుమంతుడు

నీకు నేనెంతగొప్పవాడినో శబరికూడా అంతగొప్పదిగా ఉండాలి. అందరికంటె గొప్పవాడు శ్రీరాముడు!

ఇ్రి

శ్రీరాము డెవరు?

హ ను మ ం తు డు

భగవంతుడు భూమిమీద అవతరించాడని చెప్పాను కాదూ?

శ బ రి

అవును.

హ ను మ ం తు డు

ఆ అవతారపురుషుని పేరు శ్రీరాముడు.

శ బ రి

శ్రీరాముడు, శ్రీరాముడు. పేరు ఎంచక్కా ఉంది!

హ ను మ ం తు డు

ఆ పేరు ఎప్పుడూ మరిచిపోకు. శ్రీరాముని గురించి ఎప్పుడూ పాడుతూ పాడిస్తూ ఉండు.

శ బ రి

శ్రీరామ శ్రీరామ శ్రీరామ రామ
శ్రీరామ నీనామమే నాకు శరణు!

హ ను మ ం తు డు

బాగు! అలాగ అలాగ పాటలు కట్టాలి. శ్రీరా

ముడు ఎప్పుడు వస్తాడు ఎప్పుడు వస్తా డని ఆత్రతతో ఉండాలి.

ఇ ర్రి

శ్రీరామనామం జపిస్తూనా?

హా ను మ ం తు డు

శబరిలాగ. శబరికి శ్రీరాముడే సర్వమూను. అంచే తనే ప్రపంచాన్నంతా ప్రేమిసుం దామె.

ఇ ర్రి

నన్నూ ప్రేమిస్తుందా?

హా ను మ ం తు డు

నిన్ను కడుపునబుట్టిన కూతురుకంటె ఎక్కువగా ప్రేమిస్తోంది. నీకు శ్రీరాముడిసంగ తంతా చెప్ప మన్న దావిడే.

ఇ ర్రి

శబరి. శబరి. అదుగో పంపదగ్గిర పువ్వులేరుతోంది. అవ్వా అవ్వా శబరీ, శబరీ, ఇలా రా, ఇలా రా [అనిగొంతెత్తి పిలుచును]

శ బ రి

[పువ్వులు చేత్తో పట్టుకు ప్రవేశించి]

మాఅమ్మో, మాఅమ్మో, ఇర్రీ విన్నావమ్మో— శ్రీరాముడు వస్తున్నాడట, పాటలు నాకు నేర్పాలి సుమా, నీవు బాగా పాడాలిసుమా! లేకపోతే నాతండ్రికి శ్రీరామమూర్తికి కోపం వస్తుంది.

[హనుమంతుని చూచి!] నాయనా, ఇర్రీకి శ్రీరాముని సంగతంతా చెప్పాలి.

హ ను మం తు డు

చెప్పుతున్నానమ్మా! ఇర్రీ నేనూ, నీకు ఏవిధమైన సహాయం చేయవలసినా చేస్తాము.

శ బ రి

మానాయనే, మాఅమ్మో! మరవకండమ్మో, శ్రీరామమూర్తిని మరవకండి, పంచవటి వస్తారట. నాతండ్రి శ్రీరాములూ నాతల్లి సీతమ్మాను విన్నావా ఇర్రీ?

ఇర్రి

[మాటాడకుండా శబరికేసి నిర్ఘాంతపోయి చూచును.]

శబరి

శ్రీరామచంద్రుడికి పాదములు నొస్తావేమో నని బాటంతా పువ్వులు చల్లుతున్నా నాయనా, పువ్వులు.

హనుమంతుడు

నేనూ, ఇర్రీ, ఆపని చేస్తాములే అమ్మా.

ఇర్రి

నే నెన్నో మంచిపువ్వులు తెస్తా.

శబరి

నాచిట్టితల్లి, నాచిట్టితల్లి [ఇర్రిగడ్డం పట్టుకు వదలిపెట్టి] మరచిపోకమ్మా పాటలు. శ్రీరామచంద్రుడిమీద పాటలు అన్నిపక్షులచేతా పాడింతామమ్మా, పాడింతాము. ప్రకృతిలో సౌందర్యం అంతా ఆమహాత్ముడికి ధారపోద్దాము. మరవకండి శ్రీరామమూర్తిని. హనుమంతుడూ, ఇర్రీ, మరవకండమ్మా! ఏమిటి నాయనా, ఏమిటి? నా ఇర్రీ, నువ్వూ తింటున్నారు?

హ ను మం తు డు

తేనెపట్టు శబరీ.

శ బ రి

అయ్యో, నాయనా ఎంతపని చేస్తున్నావు.

హ ను మం తు డు

ఏ మమ్మా ఏమి?

శ బ రి

ఆలాంటిపనులు చేస్తే నాశ్రీరామచంద్రుడికి కోపం రాదూ?

ఇత్రి

ఏం పనులు శబరీ!

శ బ రి

హనుమా, ఇత్రీ! మీరు ఎప్పుడూ మరచిపోకండమ్మా. ఎప్పుడూ ప్రాణిహింస చెయ్యకండి. తేనెపట్టు తేవడంమూలాన తేనెటీగలు దుఃఖించి చచ్చిపోవూ?

ఇత్రి

[ హనుమంతుకేసి చూచి నవ్వుతూ ] నువ్వే!

హనుమంతుడు

ఇకనుంచి హింస చెయ్యములే శబరీ.

శబరి

చెయ్యకండి నాకూనల్లారా, చెయ్యకండి. నా రామచంద్రమూర్తి మనదగ్గిరికి రావద్దూ. మనని రక్షించవద్దూ. అలాంటిపనులు చెయ్యకండి' విన లేదుటే, ఇర్రీ, తేనెటీగలు పాడుకునేపాటలు?

ఇర్రి

పాటా! నాకు చెప్పవు శబరీ, పాట! నేను హనుమంతుడికి చెప్పుతానులే.

శబరి

చెప్పుతా తల్లీ చెప్పుతా. విను నారాముడికి కోపం రాకూడదు. అంచేత పాట జ్ఞాపకంచేసుకొంటూ ఇంకెప్పుడూ హింస చెయ్యకండి.

ఇర్రి

చెప్పు, చెప్పు, శబరీ, చెప్పు.

## శబరి

బుజ్, బుజ్, గామ్లొగూతాఇ
తర్బాపోజ్ ఇజ్ తాఇపోజ్, ఎజ్జాపోజ్
బుజ్, బుజ్ గామ్లొచూతాఇ
ఉడా_ తార్ జా ఇ తాఇపోడ్ ఎజ్జాపోజ్
బుజ్, బుజ్ గామ్లొగూతాఇ
కెడా తార్ జా ఇజ్ తా ఇపోజ్ ఎజ్జాపోజ్

---

బుంగ్ బుంగ్ అంటూ ఝుంకరిస్తున్నా
పువ్వు ఏదైనా దొరుకునో లేదో బుంగ్
మావిపువ్వైనా దొరుకునో లేదో బుంగ్
మొగలిపువ్వైనా దొరుకునో లేదో బుంగ్
బుంగ్ బుంగ్ అంటూ పూలు పీలుస్తాను
పీల్చినా పిల్లలను పెద్దగా చేస్తా
బుంగ్ బుంగ్ అంటూ పూలు పీలుస్తాను
పెద్దగా పెరిగి అవి ఝుంకరిస్తాయి
బుంగ్ బుంగ్ అంటూ ఝుంకరిస్తున్నా.

బుజ్ బుజ్ గాన్లైగూతాఇ
బుజ్ బుజ్ గాన్లై బె- బె- తాక్రైనాఇ
సూజ్- శౌౕరు సుజ్ తైనాఇ- గాన్లై
బుజ్, బుజ్, గాన్లో జే- బె- తాక్రైనాఇ
ఓన్ ఇఁన్ జి వ్రజ్ తాజి-గాన్లో
బుజ్, బుజ్, గాన్లై బె- బె- తాక్రైనాఇ
వారజ్ వేఁడి అఁడి ఇఁగూ ఏతేజిగాన్లై
బుజ్, బుజ్, గాన్లై గూతాఇ

విన్నావుటే ఇద్రీ, పాటా, విన్నావూ హనమా. ఎప్పుడూ జంతుహింస చెయ్యకండమ్మా, నా రామచంద్రులవారికి కోపం వస్తుంది, మరచిపోకండమ్మా, మనతండ్రిని ఎప్పుడూ మరిచి పోకండి. మనతండ్రేగా మన దగ్గిరికి వచ్చి మనను రక్షిస్తాడు. మరవకండమ్మా శ్రీరామమూర్తిని. వెళ్ళుతా, నాయనా, నాపాపురాలు వచ్చేవేళయింది. మరవకండి శ్రీరామచంద్రమూర్తి వారిని ఏలాగు పూజించాలో ఆలోచించండి. శ్రీరాముల్ని మరవకండి అమ్మా!

[శబరి వెళ్లిపోవును]

శ బ రి

వెళ్ళుదాము, రా, హనుమా. నేను శ్రీరాముల మీద పాట చెప్పతాను నీకు. ఇం కెప్పుడూ నాకోసం తేనెపట్లు తేకుమా!

హ ను మ ం తు డు.

తేనులే, నీవు వెళ్ళు, శబరీ! నేను సుగ్రీవుని దగ్గిరికి వెళ్లాలి. శ్రీరామనామం నీవు జపిస్తూ ఉంటే నేను నీదగ్గిర ఉన్నట్టు నీకు తోస్తుంది.

శ బ రి.

అలాగే ఉంది, హనుమా! వెళ్ళు, హనుమా, వెళ్ళు.

హ ను మ ం తు డు.

వెళ్ళుతా శబరీ. వెడతా, ఇంకోమారు పాటలు. ఏం?

[ వెళ్ళును. ]

శ బ రి.

హనుమద్వారా శ్రీరామనామం నాకు దొరికింది శ్రీరామనామముద్వారా హనుమంతుడు నా కెప్పుడూ ప్రత్యక్ష మవుతాడు.

మబ్బులో నవ్వేటివా డెవ్వ డమ్మా
గాముడే గాముడే రాముడే నమ్మా
ఆకాశ మంతవాడత డెవ్వ డమ్మా
రాముడే రాముడే రాముడే నమ్మా
సూర్యమండల మధ్యవర్తి ఎవ రమ్మా
గాముడే రాముడే రాముడే నమ్మా
హనుమంతు హృదయాబ్జమం దెవ్వ రమ్మా
గాముడే రాముగే రాముడే నమ్మా

[ అని పాడుకొంటూ నిష్క్రమించును ]

[తెర]

# ని రీ క్ష ణ ము

## ౮

[పంపాపుష్కరిణి దక్షిణపుగట్టు. చాతకముని ఆశ్రమము. పూరిల్లు. అరుగు విశాలమూ. దానికిమున్న నెగడు. నెగడులో పుల్లలు. పొగ నెమ్మదిగా వస్తోంది. ఎర్రని జుట్టూ, బిరుసుగడ్డమూ మీసమూ కలవాడు చాతకముని. కృష్ణాజినము దట్టీవలె కట్టుకొన్నాడు. నలభై సంవత్సరముల వయస్సు. స్థూలకాయుడు. నెగడిముందు పద్మాసనం వేసి కూర్చున్నాడు. ఒంటికి బూది రాసుకున్నాడు. ఇర్రి యథాప్రకారం బట్ట కట్టుకొంది. తలలో పువ్వులు. మెడలో దండలు. జుట్టు ముడి వేసుకుంది. ముప్ఫై సంవత్సరములూ వయస్సు. పూర్వపు చురుకు లేదు. అరుగుచివర ఆకాశం కేసి చూస్తూ కూర్చుంది.]

చాతకుడు

ఏమిటి చూస్తున్నావు ఇర్రీ!

ఇర్రి

చూడ్డం లేదు. ఆలోచిస్తున్నా!

చాతకుడు

నాతో ఆలోచించకూడదూ?

శబరి

కూడ కేమి? పన్నెండుసంవత్సరాలైనది హనుమంతుడు శ్రీరామచంద్రుని గురించి చెప్పి. ఇంతకాలమూ కనిపెట్టుకు ఉన్నాను నా ఆటలమీదా నా పాటలమీదా విరక్తి కలుగుతోంది. హనుమంతుడు చెప్పినమాటకు తభావతు ఉంటుందా?

చాతకుడు

హనుమంతుడు, మాట తభావతు మనిషి కాడు.

శబరి

శ్రీరామచంద్రుడు నిజంగా వస్తాడంటావా?

చాతకుడు

రావడ మెందుకు పోవట మెందుకు? ఎప్పుడూ మన మనస్సులలో ఉండేవాడు!

శబరి

మనస్సులో ఉంటాడా ఎప్పుడూ?

చాతకుడు

మనస్సులో అసిమాత్రం ఎందుకు కనవలెను. మనమే అతడు, అతడే మనసు.

ఇంద్రి

నీమాటలు నాకర్థం కావు చాతకా!

చాతకుడు

మీది భక్తిమార్గం. నాది జ్ఞానమార్గం. మీకూ మాకూ ఏలాగ సరిపడుతుంది?

ఇంద్రి

ఏమిటో నీ వంతా ఒకగొడవ. నే నడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పవు.

చాతకుడు

అఖండసచ్చిదానందమయుడైన నిర్గుణబ్రహ్మ అవాఙ్మానసగోచరుడు. నిర్గుణబ్రహ్మజిజ్ఞాసే మోక్షసాధనము.

ఇంద్రి

పాటలు పాడితే శ్రీరామచంద్రుడు సంతోషిస్తాడా?

చా త కు డు

ఇంద్రియములు జయించి, మనస్సు చిక్కబట్టి, నాశికాగ్రముపై దృష్టి నిలిపి.........

ఇ ర్రి

పోనిద్దూ ఆగోలంతాను! చాతకా నాకు చిన్న తనంలో ఆటలూ, పాటలూ, హనుమంతుడూ, పక్షులూ, అన్నీ కావలసి వచ్చాయి. ఇప్పుడు నామ నస్సు వాటిమీదికి వెళ్ళటము లేదు. మన స్సేదో గోలగా ఉంటోంది. హనుమంతుడు మాయచేశాడో మంత్రంచేశాడో శబరిలాగ అయిపోతున్నా నేను.

చా త కు డు

శబరి తపఃప్రభావాన్విత. ఆవిడముందు నీ వింకా పసి పిల్లవు.

ఇ ర్రి

ఒక్కమారు శ్రీరామచంద్రమూర్తిని చూస్తేనా? హనుమంతుణ్ణి అడుగుతాను, వుండు. వస్తున్నాడు.

[హనుమంతుడు ప్రవేశించును. పూర్వమువలెనే ఉన్నాడు. మీసము నల్లగా పెద్దదిగా ఉన్నది. అర్ధచంద్రాయుధము వెనక తగిలించి ఉంది. కొంచెం ఒళ్ళు చేశాడు. ౩౨ సంవత్సరముల వయస్సు]

హ ను మం తు డు

నన్నేమిటి అడుగుతా నంటున్నావు?

ఇ ద్రి

శ్రీరాముడు వస్తాడా అసలు, హనుమా?

హ ను మం తు డు

వస్తుంటే నే! జనస్థానంలో నివసిస్తూ, ఋషితపస్సులకు అంతరాయాలు కల్పించే దుష్టరాసులను పధ్నాలుగు వేలమందిని వధించినాడు ఒంటరిగా ఆమహాశూరుడు.

ఇ ద్రి

ఎంతగొప్ప వీరుడు?

హ ను మం తు డు

ఇంకా కొన్నిదినాలలో ఇక్కడికి ఆమహాపురుషుడు వస్తాడని శబరి చెప్పింది.

ఇ ద్రి

శబరి ఎలాగ ఉంది?

హ ను మం తు డు

గాలిలో ఆడేరావాకులాగ ఆడిపోతోంది. కొడుకును చూడ్డానికి వేచిఉండే తల్లిప్రేమకన్న, భర్తకోసం వేచి ఉండే భార్య ప్రేమకన్నా ఈవిడప్రేమ ఎన్నోరెట్లు అధికంగా ఉంది.

ఘా త కు డు

హనుమంతా, రాత్రిళ్ళు ఋశ్యమూకవనమునుంచి వచ్చి ఏనుగులు ఈపంపాసరస్సు నంతా కలిచి వేసి పద్మాల నన్నింటినీ లాగి పారవేస్తున్నవి. వాటి సంగతి కొంచెం చూద్దా!

హ ను మం తు డు

శబరి ఆసంగతి చెప్పిం దయ్యా అప్పుడేను. శ్రీరాములవారు వస్తున్నారు గనక పంపకు ఏనుగులు రాకూడదు అని శాసించింది. ఇప్పుడే ఆఏనుగులమందలను దూరముగా తోలివేసి వస్తున్నాను. అవి ఇంక ఈప్రాంతాలకు రావు.

ఇ ౹రి .

ఇంకా ఏమి చేశావు హనుమా?

హనుమంతుడు

రాముడు వచ్చేవేళకు జింకలమందలు ఈప్రాంతాలకు రాకుండా చేయమని శబరి చెప్పింది. వాటిని దూరముగా ఇంకోవనములోకి తోలివేశాను.

చాతకుడు

జింకలు ఏమి అపకారము చేశాయి?

ఇద్రి

జింకవేషం వేసుకునే కదా మారీచుడు శ్రీరామచంద్రమూర్తిని మోసం చేయగా ఒకదుష్టరాక్షసుడు వచ్చి సీతనపహరించాడు.

హనుమంతుడు

ఆకారణముచేత జింకలను చూస్తే రాముడికి కలిగే మనోవ్యథ తప్పించడానికి అలాగ చెప్పి ఉంటుంది.

ఇద్రి

సీత జ్ఞాపకం వస్తుంది కాబట్టి మనోవ్యథా?

చా త కు డు

అదే ఆమె అభిప్రాయమై ఉండవచ్చు.

ఇ ద్రి

అయితే సీతలాగ పాడే యీపక్షులూ, సీతను తలపునకు తెచ్చే యీపువ్వులూ, ఈపళ్ళూ, ఈ వైభవమూ రాముడు చూస్తే సీత జ్ఞాపకంవచ్చి మనోవ్యధ కలగదా?

చా త కు డు

అదేమో?

హ ను మ ం తు డు

సీత జ్ఞాపకము రావడమూ, రాకపోవడమూ కాదు ప్రస్తుతాంశం. ఆమాటకు వస్తే సీతను శ్రీరాములవారు తలవనిగడియ ఉండదు. సీతకోసం కన్నీరు కార్చనిగడియ ఉండదు. అయితే తనకూ, సీతకూ, వియోగం కలిగించినవారిమాట తలపునకు వస్తే కలిగేమనోవ్యధా, కోపము వేరు. సీతను పోలే పక్షులూ, పువ్వులూ, పళ్ళూ తలపునకు వస్తే కలిగే మనోవ్యధలో సంతోష

చ్చాంగను లుండవచ్చును. అంచేత జింకలను తరుమ మని చెప్పి ఉంటుంది శబరి.

ఇర్రి

అవును హనుమా, అవును. నీవు చెప్పినమాట సరి. అయితే హనుమా, సీతను అపహరించిన రాక్షసుని శ్రీరాముడు ఒక్కమాటు చంపివెయ్యకుండా యింకా ఊరుకొన్నా డేమి? నీ వైతే ఈపాటికి పంపాసరస్సులో ఊరదొక్కి ఉందువు.

హనుమంతుడు

అంత చులాగ్గా అయ్యేపని కాదది. శ్రీరాముల వారు అవతరించడం రాక్షససంహారముకొరకే. ఆయన చేసేప్రయత్నా లన్నీ అందుకే. అయితే ఇర్రీ నీ పాటలన్నీ పక్షులకు చెప్పి ఉంచావా?

ఇర్రి

ఆ. శబరికీ చెప్పాను. పక్షులకీ వచ్చును.

చాతకుడు

పూర్వం చక్కనిపాటలు పాడేది ఇర్రి. ఇప్పుడు మా

ఆశ్రమంలో ఒకపాటైనా పాడ్డం మానుకొంది. ఇంద్రీ ఒకపాట పాడవ్వూ?

ఇంద్రి

నాపాట లన్నీ ఇప్పుడు ఒకరికోరకే. వారిదగ్గిరే నా పాట లన్నీని. అయితే హనుమా! శ్రీరామచంద్రుడు వచ్చినప్పుడు... ఆకాశంమీద నల్లటిమబ్బులు క్రమ్ముకొని ఉన్నప్పుడు, బారులు కట్టి తెల్లటికొంగలు పరుగెత్తుతూ ఉంటే ఎం చక్కుండేది. మనము చిన్నప్పుడు వాటిని చూచి ఎంతో ఆనందించాము. శ్రీరామచంద్రుడు వచ్చినప్పుడు కొంగలను బారులు కట్టి ఎగరమని చెప్పితే శ్రీరాముడు చూచి సంతోషపడడూ!

చా త క ము ని

వాటికూతలు కర్ణకఠోరముగా ఉంటవి.

ఇంద్రి

నోరెత్తకుండా మాట్లాడకుండా వెళ్ళమని చెప్పుదాము.

హ ను మ ం తు డు

శబరితో చెప్పి చూదాము. ఏ మంటుందో.

ఇ ౖరి

చెప్పాదాము హనుమా, చెప్పాదాము. తప్పకుండా శబరి వప్పుకుంటుంది.

హ ను మం తు డు

ఒప్పుకో వచ్చు. అయితే......పంపాసరస్సులో ఋశ్యమూకపర్వతమునుంచి పడేయేరులు శ్రీరాముడు వచ్చేటప్పటికి గంతులు వేస్తూ పాటలు పాడుతూ, ఉండా లని శబరి చెప్పింది. యేమిటి సాధనం?

ఇ ౖరి

అప్పుడు మంచివాన కురుస్తే సరి.

హ ను మం తు డు

ఎలాగ కురుస్తుంది?

చా త కు డు

శబరి సంకల్పం చేసుకుంటే అది సిద్ధించి తీరుతుంది.

ఇ ౖరి

అదుగో, అదుగో, శబరి వస్తోంది, సొరకాయబుర్ర చేత్తో పట్టుకొని.

[శబరి ప్రవేశించును. వయస్సు ౯౦ సంవత్సరములు. తల నెరిసింది. ఒళ్ళు ముడతలు పడ్డది కొంచెం గూను వచ్చింది. కాషాయ వస్త్రము మొలకు చుట్టుకొన్నది. ఒకసారి తనలో నవ్వుకొంటున్నది. ఒకమారు బిక్కమొగము వేస్తున్నది. ఎప్పుడూ శ్రీరామస్మరణ చేసుకొంటున్నది.]

శ బ రి

ఉన్నారా! నాయనలారా యిక్కడ, ఇక్కడున్నారా; నానాయన వస్తున్నా రమ్మా! నానాయన జటాయువుకు దహనసంస్కారం చేసి వస్తున్నారు! నానాయన ఒక్కడే; నాతండ్రి ఒక్కడే; నాతల్లిని ఎత్తుకుపోయాడట! దుర్మార్గుడు రాక్షసు డెవడో. నాతల్లి ఎంత దుఃఖపడుతోందో! నాతండ్రి ఎంత దుఃఖపడుతున్నాడో! (అని ఏడ్చును.)

ఇద్రి

పర్ణశాల వదలిపెట్టి త్వరత్వరగా వస్తున్నా రన్నమాట.

శ బ రి

నాతల్లి నాసీతమ్మ, ఎంత దిగులుపడిందో; ఎంత

బెంగట్టుకుంటుందో; ఎంత దుఃఖిస్తుందో; నారామచం
ద్రుడి కింతకష్టము కలగనా! నాశ్రీరాముడి కింత దుఃఖం
రానా! నాతండ్రికి నాతల్లికి అయ్యో, అయ్యో [ఏడ్చును.]

హ ను మ ం తు డు

ఊరుకో తల్లీ; అది అంతా లీల సుమా! అవతార
కార్యము నిర్వహించడానికి సీతాపహరణముకూడా ఒక
వ్యాజమే. కాకపోతే దుష్టసంహార మెట్లా జరుగుతుంది?

శ బ రి

ఆదీ ఒకవ్యాజమేనా; నాయనా, అదీ ఒకవ్యాజమే?
అవును. కాకపోతే నారామచంద్రుడికి అపకారం చెయ్య
గలిగినవా రున్నారా? అయితే నాయనా, శ్రీరామ
చంద్రుడికి దుఃఖం లేదూ?

హ ను మ ం తు డు

మానవుడులాగ నటిస్తున్నాడు కాబట్టి దుఃఖంకూడా
నటించవలసి ఉంటుంది. లేకపోతే ఆయనకు దుఃఖ
మేమిటి శబరీ?

శ బ రి

అవునటే ఇ్రీ. హానుమంతుడు చెప్పినమాట నిజమేనా? చాతకమునీ! హానుమంతుడు చెప్పినమాట నిజం కాదూ? నిజంకాదూ? లేకపోతే నారామచంద్రుడికి దుఃఖ మేమిటి?

ఇ ్రి

హానుమ చెప్పినమాట నిజమే శబరీ. హానుమ బుద్ధిమంతుడు.

శ బ రి

నిజమేనమ్మా; అది ఒకవ్యాజము; అవును అది ఒక వ్యాజము. నాతల్లి సీతమ్మకు దుఃఖం లేదు. అంతా ఆ రామచంద్రుడిలీల! లీల!

చా త క ము ని

సుఖదుఃఖాలూ, శీతోష్ణాలూ, వృద్ధిక్షయాలూ, మొదలైనద్వంద్వాల కతీతుడు, పరమేశ్వరుడు.

శ బ రి

అవును నాయనా అవును. నారామచంద్రమూర్తి

జటాయువుకు అగ్నిసంస్కారం చేసి.........నాతండ్రి గాదూ, నాజటాయువు. సీతమ్మతల్లిని ఆదుర్మార్గుడు తీసుకువెళ్ళుతుంటే అడ్డంగా వచ్చి ముక్కుతో చీల్చి రెక్కలతో కొట్టాడు. నాతండ్రి జటాయువు! రెక్కలు నరికాడుట నాయనా ఆదుర్మార్గుడు. అప్పుడు సీతమ్మ వార్త నారాముడికి చెప్పాలని కొనజీవంతో నిలిచి ఉన్నాడట జటాయువు. నారామచంద్రుడికోసం ప్రాణ త్యాగం చేశాడు ఎంతపుణ్యాత్ముడో!

హనుమంతుడు

శ్రీరామపాదసేవ చేసేవారందరూ ధన్యాత్ములేకదా అమ్మా.

ఇద్రి

శబరీ! శ్రీరామచంద్రుడివార్తలు ఇంకేమైనా తెలిశాయా?

శబరి

నాతండ్రి, నా దేవుడు. దుష్టసంహారం చేస్తున్నా

డమ్మా, చేస్తున్నాడు. శూర్పణఖ ముక్కూ చెవులూ కోయించాడు తమ్ముడిచేత. ఖరదూషణ త్రిశిరస్కులను వధించాడు నాతండ్రి. వేలకొద్ది రాక్షసులను చంపి లోకాన్ని ఉద్ధరిస్తున్నాడు నానాయున; శిష్టరక్షణము కూడా చేస్తున్నాడు! కరుణామయుడు నా రామచంద్రుడు. అత్రిమహామునికి దర్శనమిచ్చాడు. శరభంగమహర్షికి స్వర్గసోపానాలు చూపించాడు. నాతండ్రి మహర్షుల తపస్సుల కంతరాయాలు లేకుండా చేస్తున్నాడు. ఇంక వస్తాడు నాతండ్రి, నాదగ్గిరికి; వస్తాడు నన్ను చూడడానికి నన్ను పోషించడానికి; నాతండ్రి నాతండ్రిని చూడడానికి నాకళ్ళు కాయలుకాస్తున్నవి. నాతండ్రీ, లక్ష్మణుడూ, దక్షిణాభిముఖులై వస్తున్నారట. [అముక్కలే గొగుణుకొనును]

హ ను మ ం తు డు

శ్రీరామచంద్రులు వస్తున్నారని యీప్రాంతాల రాక్షసులు కొందరు లంకవైపుకు నిన్న పరిగెత్తుకు పోతుండగా చూచాను.

ఇ ్రి

వాళ్లను పట్టుకొని చీల్చివేయ లేకపోయావా ?

హనుమంతుడు

అది శ్రీరాములు చేయవలసినకార్యము.

శబరి

నాతండ్రు లిద్దరూ నారబట్టలు కట్టుకొన్నారట. కొండలంతేసివిండ్లు కొండలంతేసి—విన్నావా హనుమంతుడూ కొండలంతేసి, విండ్లు పట్టుకొన్నారట. నాకేసి వస్తున్నారట శ్రీరామచంద్రుడు. ఆకాశమువంటి శరీరమువాడు! పావురాలు మేఘాలవంటి శరీరమన్నవి. మేఘాలవంటి శరీరం. నాచిన్నతండ్రికి లక్ష్మణస్వామికి బంగారంవంటి శరీరం. ఈ ముళ్లల్లో ఈ రాళ్లల్లో ఈ కొండల్లో తిరగడంవల్ల కాళ్లు ఎంతనొప్పులు పెడుతున్నాయో నాతండ్రికి! నేను దగ్గిరుంటే కాళ్లుపడుదును. దారి బాగుచేద్దును. నాతండ్రినడవడానికి పువ్వులు దారిలో చల్లుదును. నాకెంతటిపుణ్యమా ?

హ ను మ ం తు డు

అంతకంటె పుణ్యంచేసుకున్నావు కాబట్టి శ్రీరాముడు నీ ఆశ్రమానికే వస్తున్నాడు.

శబరి

అవును శబరీ !

శ బ రి

అవును నాయనా వస్తున్నాడు. నాతండ్రి నాకోసం వస్తున్నాడు ...... పాడుజింక ! మారీచుడు జింకలాగ రాకపోతే నాశ్రీరాముడికి ఈకష్టాలుండకపోవును గదా! నాతండ్రికే కష్టాలు. నాతల్లికే కష్టాలు. నాకైనా వచ్చాయి కావు. అయ్యో !

హ ను మ ం తు డు

జింకలమందలను దూరముగా తరిమివేశాను శబరీ.

శ బ రి

ఒక్కటీ లేకుండా తరిమావా

హనుమంతుడు

ఒక్కటీ లేకుండా తరిమాను.

ఇద్రి

అవును ఒక్కటీ లేకుండా; నాజింకకూడాను.

శబరి

నాతండ్రే నాచిట్టితల్లే; ఆలాగ శ్రీరామ కార్యాలు చేస్తూ ఉండండమ్మా! మీకూ శ్రీరామ చంద్రుని దర్శన మవుతుంది.

హనుమంతుడు

ఏనుగులను ఇంకోఅడవిలోకి తోలేశాను.

శబరి

మంచిపని చేశావు. పంపాజలము అతి నిర్మలముగా ఉండాలి. నారామచంద్రుడు స్నానం చెయ్యవద్దూ; నారామచంద్రుడు, ఈజలమేగా తాగేది. అన్నిపద్మాలూ

నవ్వుతూ వుండాలి, అన్నిసెలయేళ్లూ గంతులువేస్తూ, పాటలుపాడుతూ ఉండాలి, అన్నిహంసలూ దూరంగా ఈదుతూ ఉండాలి, నారామచంద్రుడు స్నానం చేసే టప్పుడు.

ఇ ద్రి

అవిగో పావురాలు. అవిగో వసంతకోయిల పిల్ల పాటలలాగ గాలిలో ఈదుకు ఎలాగ వస్తున్నాయో ?

శ బ రి

[పైకి చూచి చప్పట్లుకొట్టుతూ] రండి, నాచిన్నివత్సులురండి. మీకోసం మంచిమంచి గింజలు జాగ్రత్త చేశాను; అదిగో ఆగట్టుమీద కూచుని రెక్కలు ముక్కుతో సవరించుకోండి. నాతండ్రులు నారామచంద్రుడూ లక్ష్మ ణుడూ కుశలమా ?

పా వు ర ము లు

కుశలమేనమ్మా! కాని శ్రీరామచంద్రులవారి దుఃఖా

నికి మేరలేదు. లక్ష్మణుడు ఎంత ఓదార్చినా ఊరుకోక ఆయన అస్తమానం 'నాసీత నాసీత' అని విలపిస్తున్నారు.

శబరి

అయ్యో, అయ్యో, ఎంతకష్టం వచ్చిందమ్మా నారామ చంద్రుడికి ! ఎంతకష్టం వచ్చిందమ్మా. ఎలాగ నారామ చంద్రుడిదుఃఖం పోవడం ? ఎలాగా ? లక్ష్మణుడు ఓదార్చినా ఊరుకోడంలేదేం ? నాసీతమ్మను అదుర్మార్గుడు ఎత్తుకుపోతే ఎవరు చెప్పితేమాత్రం ఏలా ఊరుకోగలడు! హృదయం దహించుకుపోదూ ? నాతల్లి సీతమ్మ ఏమి యాతన పడుతోందో తలచుకుంటే— అమ్మయ్యో! అయ్యో ! నాతల్లీ! నాతల్లి! ఎన్నిపాట్లువచ్చాయమ్మా నీకు నాసీతమ్మ తల్లీ.

పావురములు

దక్షిణముగా శ్రీరామలక్ష్మణులు బయలుదేరి త్రోవలో కుంజవంత పర్వతముమీద వికృతాకారముతో ఉన్న దను వనేకబంధు రాక్షసుణ్ణి సంహరించారు. అప్పుడొక వింత జరిగింది.

శబరి

ఇంకో రాక్షసుని సంహరించారా నారామచంద్రులు?

దుర్భర దుఃఖసముద్రంలో మునిగి ఉండేవాళ్ళని అవతార కార్యము చక్కబెట్టుతున్నారు. నాతండ్రి దక్షిణ బాహువు దుర్మార్గులను హాలాహలము కాదూ!

ఇ ౹రి

ఏమి టావింత ?

పా త్ర ము లు

శ్రీరాములవారి దక్షిణబాహువు కబంధుని విషయంలో మొదట హాలాహలమై తరవాత అమృతమైనది.

శ బ రి

అలాగా వత్సల్లారా! అలాగా! చూచారా హనుమంతుడూ ఇర్రీ! నాతండ్రి ఎంతదయామయుడో ఎలాగ అమృత మైనదమ్మా చెప్పండి చెప్పండి!

పా త్ర ము లు

కబంధుని వధింపగానే అతనిలోనుంచి ఒక దివ్య తేజశ్శాలియైన గంధర్వుడు పైకివచ్చి శ్రీరామమూర్తికి నమస్కరించి శబరి ఆశ్రమానికి వెళ్ళమని దారి చూపించి అంతర్హితు డయ్యాడు.

హనుమంతుడు

శబరికి శత్రువులంటూ లేరు. అంతా రామమయమే.

ఇంద్రి

అంచేతే రాక్షసుడుకూడా శబరికి ఉపకారంచేశాడు శ్రీరామచంద్రుని ఆవిడ ఆశ్రమానికి వెళ్లమని చెప్పి, కాదు హనుమా ?

శబరి

నా ఆశ్రమానికి దారే! అమ్మయ్యో! నా తండ్రి సమీపిస్తున్నారు! వస్తున్నారు. పదమూడేళ్ళబట్టి కని పెట్టుకు ఉంటే నేటికి నాతపస్సు ఫలించింది. నా గురువుగారు నాకెంత ఉపకారం చేశారు! హనుమా, ఇంద్రి వస్తున్నారు నాయనగారు పదండి. పదండి సన్నా హాలు చేద్దాము పదండి. నాయనగారికి దుఃఖోప శమనం కలగడానికి మార్గాలు వెదుకుదాము పదండి!

పావురములు

శ్రీరాములవారు రేపు మీ ఆశ్రమము చేరుకుం టారు లక్ష్మణసహితముగా.

శబరి

ఇంక మీరు వెళ్ళండి, వెళ్లి గింజలుతిని పంపాజలము

తాగి శ్రమతీర్చుకోండి. రేపు రాములవారు వచ్చి నప్పుడు ఆ నాతండ్రి కెదురుగా ఆకాశంమీద మొగ్గలు వెయ్యాండి. నాతండ్రి చూచి సంతోషిస్తాడు.

పా వు ర ము లు

అలాగే నమ్మా! శ్రీరామసందర్శనం రోజూ చేస్తూ ఉండడమువల్ల మామనస్సులు ఆయన ఆధీన మైపోయి నవి. ఆయన్ని చూడకుండా ఉండలేము.

[పావురములు వెళ్ళును.]

శ బ రి

నాకు కాళ్ళూ చేతులూ ఆడడంలేదు? నారామ చంద్రుడికి కాళ్ళమీద పడేదాకా ఓపిక ఉంటుందా! నాయిష్టదైవతారాధన చేసేదాకా దేహము నిలుస్తుందా. విన్నావా హనుమా! ప్రకృతిలో ఉండే మాధుర్యమంతా నాయిష్టదైవతానికి ధారపొయ్యాలి. మానవహృదయంలో మాధుర్యమంతా నాయిష్టదైవతానికి అర్పించాలి. నాహృదయాధినాథుడు, నారామ చంద్రుడు, నాతండ్రి, నానాయన నేనంటే ఎంత ప్రేమో! నాకోసం వస్తున్నాడు. హనుమా, ఇర్రీ, పదండి సన్నాహం చేద్దాం పదండి. చాతకమునీ నీవుకూడా రావూ

చాతకముని

నేను నేడు యోగసమాధిలో ప్రవేశిస్తున్నాను. సమాధినుంచి లేచేటప్పటికి ఎంతకాలం పట్టుతుందో.

శబరి

ఇంద్రీ; నే చెప్పిన పనులన్నీ చేశావూ ?

ఇంద్రి

పక్షులకు పాటలు నేర్పాను. నేనూ హనుమా కలిసి రాముడు నడిచే బాటంతా పువ్వులు చల్లుతాము.

శబరి

ఎలాగ చల్లుతా రమ్మా!

ఇంద్రి

బాటకి రెండుపక్కలా బంతుల్లాంటి ఎర్రని కందబ పుష్పాలు పరుస్తాము. మధ్యపారిజాత పుష్పాలు పరుస్తాము.

శబరి

పరిచిన తరవాత పారిజాతాలు తొక్కకం డమ్మా! శ్రీరామమూర్తి పాదాలే గాని ఇంకెవరిపాదాలూ వాటిమీద పడకూడదు. వనంలో చెట్లన్నీ పూలగుత్తులతో వంగి ఉన్నవి. అవే నాశ్రీరాముడికి పుష్పతోరణాలు.

హా ను మం తు డు

అమ్మా శబరీ; కపిలధేనువులచేత లేతపచ్చిక తిని పించి పంపాజలము తాగిస్తున్నాను. చాలకాలమునుంచి వాటిపాలు సిద్ధముచేసి ఉంచుతాను ! శ్రీరాములవారి మాట విన్నప్పుడల్లా అవి పొదుగులుగొంచి పాలు కారుస్తున్నవి.

శ బ రి

నే చెప్పినట్లు చేశావు నాయనా; కపిలగోవులేనా ? పవిత్రముగా ఉంచావు గదా ! రేవు పాలు తే. తామర దొప్పలోపోసి తీసుకురా, నా నాయనకిద్దాం.

ఇ ద్రి

చిలుక లన్నింటికీ ఉత్తరువు చేశాను శబరీ !

శ బ రి

మాఅమ్మే ! నే చెప్పడం తడువు ! శ్రీరాము లంటే మీా కెంత అపేక్షమ్మా ! మంచితియ్యటిపళ్ళు దోరపళ్లు తెమ్మని చెప్పావా ?

ఇ ద్రి

పంపాతటాలమీాద పెరిగినచెట్లపళ్లు మంచిమంచివి కోసి దోరపళ్లు ముక్కున కరుచుకొని రమ్మని చెప్పాను.

శబరి

తెల్లవారేసరికి తీసుకురా అమ్మా వాటిని. శ్రీరాముల వారి కిద్దాము.

ఇద్రి

శబరీ నల్లటి మబ్బులమధ్య కొంగలు బారులుగా పరుగెత్తితే బాగుండదూ? అవి మాట్లాడవులే.

శబరి

నాచిట్టితల్లీ; నాచిట్టితల్లి కడుపులో ఎంతమంచి ఊహలో ! అలాగే చేయించమ్మా శ్రీరాముడు సంతో షిస్తాడు.

ఇద్రి

శబరీ, నే నింకోమాట చెప్పనా?

శబరి

చెప్పు తల్లీ, చెప్పు. ఎందుకమ్మా, అంతసందేహం ? నా రామచంద్రుణ్ణి ఎలాగ ఆరాధించాలో ఎలాగ ఆద రించాలో ఆలోచించావా ఏమిటి?

ఇద్రి

రాములవారు వస్తున్నారు కాబట్టి మతంగ వనంలో కాకులేమీ ఉండకుండా చేస్తే బాగుండదూ ?

శ బ రి

ఎందుకమ్మా ఎందుకూ ! అలాగు చేస్తే నాతండ్రి సంతోషిస్తాడా ?

ఇ ర్రి

రాములవారూ సీతామ్మవారూ చిత్రకూటంలో ఉండగా ఒక కాకి— ఇంద్రుడి కొడుకుట—వచ్చి, సీతామ్మవారికి అపచారం చేసిందిట.

శ బ రి

నాతల్లికి అపచారమే. నాతల్లికే. నాతండ్రి చూస్తూ ఊరుకొన్నాడా ? నీకెవరు చెప్పారు ఈ మాట ఇర్రీ ?

హ ను మ ం తు డు

వత్సులు చెప్పుకొంటూ ఉంటే ఇర్రి విన్నది శబరీ. అప్పటినుంచీ నీతో చెప్పవలెనని అనుకుంటూ ఉంది.

శ బ రి

అలాగా ! చెప్పు ఇర్రీ, చెప్పు. తరవాత ఏం జరిగింది?

ఇ ర్రి

రాములవారు సీతమ్మ అవస్థచూచి కాకిమీద కోపించి ఒక దర్భ అభిమంత్రించి వేశారుట !

శ బ రి

నాతండ్రే ! నాతల్లికి అపచారంచేస్తే నాతండ్రి ఊరు

ఉంటాడా ? పాడుకాకి! నాతండ్రి దక్షిణ బాహువులో హాలాహలమూ అమృతమూ ఉన్నవన్న మాట ఎగరదు కాబోలు !

ఇ త్రి

ఆదర్భను చూచి కాకి పారిపోయి ఇంద్రాదిదేవతల నందరినీ శరణు వేడుకొన్నది.

శ బ రి

నాతండ్రి కోపిస్తే ఎవరు శరణియ్య గలరూ ?

ఇ త్రి

ఎవరూ ఇయ్యనన్నారు. అప్పుడు తిరిగి మళ్ళీవచ్చి శ్రీరాములువారి పాదాలమీద పడి శరణు వేడుకొన్నది.

శ బ రి

వేడుకొన్నదీ ! వేడుకోక ఏమిచెయ్యగలదు నాతండ్రి శ్రీరాముడు కోపించితే ! నాతండ్రి దయాసముద్రుడు కాడూ ?

ఇ త్రి

అప్పుడు రాములవారు దానిని రక్షించారు. కాని రాములవారు ప్రయోగించిన దర్భకు తిరుగులేదు. కాబట్టి దాని కుడికన్నుమాత్రం బలిగా తీసుకొన్నది.

శ బ రి

నాతండ్రి ఎంత మంచివాడో చూశావా హనుమా, చూశావుటే ఇఱ్రీ నాతల్లికి అపచారం చేసిన దుష్టును కూడా రక్షించాడు నాతండ్రి. ఎంతమంచివాడో ఎంత కరుణామయుడో !

ఇ ఱ్రి

ఏం శబరీ ? కాకుల్ని లేకుండా చేస్తే బాగుండదూ?

శ బ రి

బాగుంటుందమ్మా, బాగుంటుంది. ఎంతపొరపాటు వచ్చిందో చూశావా హనుమా ! ఈసంగతి నాకు తెలియనే తెలియదూ. రాములవారు ఇక్కడ కాకులను చూచినట్లయితే సీతకు జరిగిన అపచారంసంగతి జ్ఞాపకం వచ్చి ఎంత దుఃఖించేవారో ! ఎంత పొరపాటు !

హ ను మ ం తు డు

ఇఱ్రి వాటిని వనములో ఉండకుండా తరిమి వేస్తుందిలే శబరీ.

శ బ రి

ఇఱ్రీ తమిరి వేయించమ్మా, తరిమి వేయించు. నాకు తోచిందేకాదూ. నాచిట్టితల్లికి తోచింది ఎప్పుడూ రాముల

వారిని గురించి ఆలోచిస్తూ ఉండండమ్మా మరిచిపోకండి.

హనుమంతుడు

తెల్లని అంచుల మేఘాలు శ్రీరాములవారికి గొడుగు పట్టాలని చెప్పావు కాదూ, శబరీ!

శబరి

పడతాయిలే నాయనా, పడతాయి. వాటిసంగతి నే చూస్తా ఇర్రీ, మధువుమాట మరిచిపోలేదు కదా.

ఇర్రి

లేదమ్మా శబరీ. తుమ్మెదలతో చెప్పాను. మందార మాలతీ పద్మపుష్పములనుంచి మాత్రమే మధువు గ్రహించి చక్కనిపట్టు కట్టి వాటిలో భద్రము చేయమని. అవి ఆరీతిగా భద్రము చేసినవి. ఎప్పుడు శ్రీరాముల వారు వస్తారు. ఎప్పుడు మధువు అనుభవిస్తారని ఎదురు చూస్తున్నవి.

శబరి

ఆమధువు అరటాకుదొన్నెల్లో పోసి, తే. నారామ చంద్రుడికి కర్పిద్దాము.

హనుమంతుడు

శ్రీరాములవారి ఓటికి రాయడానికి పుష్పాడిభద్రం

చేశావా ఇఱ్ఱి ?

శబరి

చేసింది నాయనా; చేసి నాకిచ్చింది. ఇఱ్ఱి చెప్పడం మరిచాను. వసంతచందనం తీసుకువచ్చి రేపు శ్రీరాములవారికి గంధం తీయవుటే.

హనుమంతుడు

వసంతచందనం మతంగవనంలోది నీవు జాగ్రత్త చేశావుగా శబరీ !

శబరి

జాగ్రత్త చేశాను నాయనా; రానే ఇఱ్ఱి నిస్తాను.

ఇఱ్ఱి

మంచిమంచి రంగురంగుల పుష్పాలతోనూ, తులసిదళాలతోనూ దండలు కట్టమన్నావు కాదు శబరీ ! జాజులూ మల్లెలూ మందారాలూ పద్మాలూ తులసిదళాలూ సిద్ధంచేసి కట్టవద్దూ ?

శబరి

మన మిద్దరమూ కలిసి కడదాము. మరిచి పోకుమా, హనుమా! నాతండ్రికి మంచిసింహాసనం తయారు చెయ్యి. చుట్టూ కేళాకూళులు వాటిలోంచి పైకి చిమ్మే జల

ధారలు. కేళాకూళులమధ్య ఉన్నతాసనాలు రెండూ. నాతండ్రి కొకటీ, నా చిట్టితండ్రి కొకటి. నేను దానిచుట్టూ అలికి ముగ్గులు పెడుతాను.

హనుమంతుడు

ఆలాగే శబరీ, ఈరోజు అన్నీ సిద్ధము చేస్తాను.

శబరి

పదండి సన్నాహం చేద్దాము. రావే ఇద్రీ, పాటలు పాడుకొందాము నాతండ్రిమీద. తీరా వచ్చి, పాటలు మరిచిపోతామేమో! రాహనుమా, సర్వమూ సిద్ధము చేతాము.

పదండీ, నాకూనల్లారా పదండి!
వస్తున్నారు, నా శ్రీరామచంద్రులు!
వస్తున్నారు, నాపాలిటి కల్పవృక్షము!
వస్తున్నారు, నా బంగారుమూట!
దయచేస్తున్నారు, నాయిష్టదేవతలు!

దృష్టి చెదరకూడదు. మనస్సు చలించకూడదు. ఆవేశము, భక్తి తప్ప ఇంక దేనికీ మనస్సులో తావుండకూడదు. ఏ మవుతుందో? నాతండ్రిగారు, నా చిన్న నాయనగారు దయచేస్తున్నారు పదండి. హనుమా, పదండి. నా ఇద్రీ, రా, నాతండ్రి శ్రీరాములు దయచేస్తున్నారు! శ్రీరాములు!

# సిద్ధ

# ౭

[ మతంగవనములో శబరి ఆశ్రమము. వెనుక చెప్పిన రెండు కుటీరములూ ఆప్రకారముగానే ఉన్నవి. వాటికి ముందుభాగాన చిన్న చెరువు. చెరువుచుట్టూ కేళాకూళులు. ఎప్పుడూ జలము వాటిలోనుంచి పైకి చిమ్ముతున్నది. కేళాకూళులచుట్టూ పూలమొక్కలు. పువ్వులు వికసించి ఉన్నవి. చెరువుకు నాలుగు గజాలముందు రెండు ఉన్నతాసనములు. వాటిపక్కలు జేగురుమన్నుతో అలికి తెల్ల చుక్కలూ పచ్చచుక్కలూ లతలూ చిత్రించి ఉన్నవి. ఆసనములమీద పత్రము లొకదానికొకటి అంటించినవి పరిచి ఉన్నవి. పత్రముల అంచులకు పువ్వులు కుట్టి ఉన్నవి. ఆసనములవరకూ పారిజాతపుష్పములు పరిచి ఉన్నవి. వాటికి రెండుపక్కలా కదంబపుష్పములు ఎర్రఅంచులవలె ఉన్నవి. కుటీరములకు వెనుక సాగరజలము. దాని వెనుక ఆకాశము. అంతటా చెట్లు. అప్పుడే చిన్నతుషారము పడి వెలిసింది. శబరీ, ఇర్రీ, హనుమంతుడూ కుటీరములదగ్గర ఉన్నారు. హనుమంతుడు కాషాయవస్త్రం దట్టిలాగ బిగించుకొన్నాడు. ఇంకోబట్ట కప్పుకొన్నాడు. వెనుకవైపు అర్ధచంద్రాయుధము. ఇర్రి పసుపు పచ్చనిబట్ట కట్టుకొన్నది. పక్షివెంట్రుక లంతటా పెట్టుకొని పక్షి

కొంది.

ఆకాశంమీద నల్లమబ్బులు. పావురములు ఎగురుతూ పల్లటీలు కొట్టుతూ ఉన్నవి. ఎడతెగని బలాకముల బారులు. ]

శ బ రి

వచ్చేశారు, నాపెన్నిధి! నా తండ్రి వచ్చేశారు! నాయనా, హనుమంతూ, నే నిలాగ అవుపిస్తే సవరదాన్నని అసహ్యించుకోరుగదా శ్రీరాములు?

హ ను మ ం తు డు

ఎంతమాట అన్నావు తల్లీ!

ఇ ర్రి

శబరీ, ఉండు, నేను నీకు ముస్తాబు చేస్తాను. ఆకాషాయవస్త్రం, అదీ, అలాగకట్టుకో. ఈకావిబట్ట ఒంటిమీద కప్పుకో!

ఆఁ, అలాగ. జుట్టు దులిపి ముడి వేస్తా నుండు. ఆఁ, అదీ. ఈమాటు బాగుంది.

ఏదీ ఆపువ్వులు రెండు జుట్టులో పెట్టనియ్యి. ఈ మాటు బాగుంది.

[ ఇర్రి తల దులిపి ముడివేసి పువ్వులు జుట్టులో పెట్టును. ]

ఈమాటు శ్రీరామచంద్రు లేమీ అనుకోరు !

శ బ రి

ఇర్రీ, మానాయన వస్తున్న ట్లున్నారు. నాహృదయం గబగబా కొట్టుకొంటూ ఉంది. చూడు ఇర్రీ, నీవు ఆ పక్షులవెనుక నిలబడి నేను చెప్పినప్పుడు వాటితో కూడా పాడు. నేనూ పాడతానులే. చూడు హనుమా, నీవు ఆ పీఠాల కెదురుగా ఆపారిజాతవృక్షం మొదట కూర్చో. శ్రీరామచంద్రుని పాదాలమీద మాత్రం దృష్టి ఉంచు. నీదృష్టులతో వాటిని చుట్టబెట్టు. వదలకుమా. వెళ్లండి— నాహనుమా, వెళ్లు; నాఇర్రీ, వెళ్లు.

[ ఇర్రీ, హనుమంతుడూ తమ స్థానాలకు వెళ్లుదురు. ]

శ బ రి

[ ముందుకు వచ్చి ] వచ్చారు నాతండ్రి. నా హృదయం చెప్తూ ఉంది వచ్చారని. ముసలిదానికి నాకు గగుర్పా

ఏమిటి? దేహమంతా ఎలాగ కంపిస్తున్నదో! కళ్లంట నీళ్లు ఎలాగ వస్తున్నవో! తుడుచుకొని నాతండ్రిని కరువు తీరా చూచుకోవలె. కళ్లల్లోంచి నీరు రాలకూడదు. కాళ్లూ చేతులూ తడబడకూడదు. ఎలాగ? ఏమి చేసేదీ? అరుగో! అరుగో! వచ్చారు! మేఘమూ మెరుపూలాగ ఉన్నారు నాతండ్రులు. మాట్లాడుకొంటూ వస్తున్నారు. మేఘగర్జనములవలె వినబడుతున్నవి వారిమాటలు. వెడుతున్నా, నాతండ్రులదగ్గిరికి! వెడుతున్నా! నా తండ్రులు; శ్రీరామలక్ష్మణులు; నారాముడు, నాతండ్రి వచ్చారు! వచ్చారు! నాతండ్రులు. ఏడీ, నారాముడు; ఏడీ నా ముద్దులతండ్రి; ఏడీ నానాయన; ఏడీ, ఏడీ, ఏడీ, నాశ్రీ రాముడు!

[ ముందుకు గబగబ పరుగెత్తును. శ్రీరాముడూ లక్ష్మణుడూ ప్రవేశింతురు. శ్రీరాముడు నల్లగా ఉన్నాడు. నల్లటిజుట్టు వెనకవైపు ముడి వేసుకొన్నాడు. ఒకనారబట్ట విరిచి వెనుకకు బిగించి కట్టుకొన్నాడు. ఇంకో నారబట్ట వేటకట్టు కట్టుకొన్నట్టు దేహానికి చుట్టబెట్టుకొన్నాడు. ఎగుబుజములు. రక్తనయనములు. బలమైన నిగనిగలాడే శరీరము. ముఖములో బెంగ ఉన్నది. చేతిలో పెద్దవిల్లు. భుజ

ముకు తగిలించిన అమ్ములపొది. మొలలో కఠారు. లక్ష్మణుడు రాముని వలెనే బట్టలు కట్టుకొన్నాడు. పచ్చనిపచ్చపండులాంటి శరీరం. దృఢ కాయము. చేతిలో పెద్దవిల్లు. మొలలో కఠారు. భుజమున అమ్ముల పొది. వారు వచ్చిరావడముతోనే హనుమంతుడు శంఖము పూరించును. ]

లక్ష్మణుడు

ఇదే మతంగవనము. అల్లదే శబర్యాశ్రమము.

శ్రీరాముడు

ఆవిడే శబరి. శ్రమణి అనే సిద్ధశబరి.

శబరి

మానాయనలు, మానాయనలు, వచ్చారా? నన్ను చూడడానికి వచ్చారా? ఈముసలిదాన్ని ఉద్ధరించడానికి దయచేశారా! ఇన్నేళ్లు నిరీక్షించిన ఈ సవరదాన్ని రక్షించడానికి దయచేశారా? రండి, నాతండ్రులు, రండి. దయచెయ్యండి నాఇష్టదేవుళ్లు, దయచెయ్యండి!

[ చేతులు చాచి ఆత్రముగా శబరి గబగబ వచ్చి శ్రీరామునకు సాష్టాంగనమస్కారము చేసి పాదములు గట్టిగా పట్టుకొని ఉండుండీ ముద్దు పెట్టుకొంటూ కన్నీళ్లతో పాదములు తడుపుతూ ఆపాదాల మీదే మూర్ఛిల్లును. ]

లక్ష్మణుడు

అన్నయ్యా, పాపం శబరి నీపాదాలమీద మూర్ఛపోయింది. నీచేతులతో స్పృశించి ఆవిడను లేవనెత్తవా?

శ్రీ రాముడు

భక్తిపారవశ్యంవల్ల స్మృతి తప్పింది. రవంత సేపట్లో ఆవిడే లేస్తుంది.

[ వంగుని ఆవిడదేహాన్ని చేతితో నిమురుతూ ]

లే, అమ్మా, లే; నీబోటిమహాతపస్వినులదర్శనము చేసుకోకపోతే నావనవాసము ఇంకా దుఃఖకరముగా ఉండదా?

[ శబరిని రెండుచేతులతోనూ లేవనెత్తి ఒళ్లు తడిమి చిరునవ్వుతో ]

ఎంతగా కృశించిందో తమ్ముడూ! మనకోసం నిరీక్షించి నిరీక్షించి ఈశబరి!

లక్ష్మణుడు

అన్నయ్యా, ఈవిడ గొప్పభక్తురాలు!

శ్రీ రాముడు

శబరి మతంగమహాముని పరిచారిక, శిష్యురాలు! చిరజీవిని; మహాభక్తురాలు.

శబరి

[ శబరి లేచి నిలబడి కళ్లు మూసుకొని ] నా తండ్రి ఏడీ, నా రామచంద్రు డేడీ? నా నాయన ఏడీ? ఏడీ, ఏడీ నా ముద్దుమూట!

[ కళ్లు తెరచి శ్రీరాముని చూచి ] వచ్చావా, నాతండ్రీ, నా కోసం వచ్చావా? నన్ను చూడ్డానికి వచ్చావా? నన్ను రక్షించడానికి వేంచేశావా, నాతండ్రీ, నా రామచంద్ర మూర్తి?

శ్రీరాముడు

[ శబరిదేహము చేతితో నిమురుతూ ] తల్లీ, శబరీ, దిగులుపడ కమ్మా? నీకోసమే మేము వచ్చాము! నిన్ను చూడక పోతే ఇందరు మహర్షులను చూచినఫలమూ వ్యర్థమైపోదా మాకు?

శ బ రి

నామీద నాతండ్రిగారి కెంతదయ,ఎంతదయ! రారా, నాతండ్రులు; రండి, అదేబాట. కాళ్లనొప్పులు తీరుతవి ఆ పువ్వులమీదనుంచి నడవండి. రండి, నా తండ్రులారా,

రండి, కూర్చోండి, నాయనలారా, ఆ పీఠాలమీద, కూర్చోండి. ఎంత శ్రమపడి వచ్చారో! ఈకొండల్లో నడవడంవల్ల కాళ్లెంతనొప్పులు పట్టాయో? నా కళ్లకరువు తీరా చూచుకొంటాను నాతండ్రులను; కూర్చోండి.

[ వారు కూర్చుందురు.] అందు కోండి, నాయనలారా, అందుకోండి అర్ఘ్యము. ఈపాద్యము స్వీకరించండి.

[ కాళ్లూ చేతులూ కడిగి తన ఉత్తరీయముతో తుడుచును. ]

రండి, హంసల్లారా, రండి. మానాయనలకు మీ రెక్కలతో నిమ్మళంగా విసరండి.

[ హంసలు రెండుపీఠములపక్క నిలబడి రెక్క లాడించుచుండును. శబరి శ్రీరాముని తదేకధ్యానముతో చూచుచుండును. ]

నానాయనగారు వచ్చారు; నా నాయనగారిని కరువు తీరా చూచుకొంటాను. ఇవిగో, ఇవిగో నా తండ్రిగారి పాదాలు, నా నాయనగారి పాదాలు; ఎంత చక్కగా ఉన్నవో! నాతండ్రి ఈపాదాలనే జనకమహారాజు కడిగి మాఅమ్మ సీతమ్మతల్లిని నాతండ్రికి కన్యాదానం చేశాడు. ఓహో ఏమిమహత్తు నాతండ్రి పాదాలకు? నా తండ్రి

పాదాల నంటుకొన్న భూరజమునకు ఎంతమహత్తు! నా తండ్రి పాదరజము సోకగానే ఒకరాయి గగుర్పొడిచి, చెమర్చి, కదిలింది! ఏమిఆశ్చర్యం! ఆరాతికి చేతులు. ఆ రాయి కన్నీరుకార్చింది. ఆరాతిలో హృదయము తటతట మద్దెల వాయించింది. ఆరాతికి బంగారుఛాయ వచ్చింది. సౌకుమార్యము వచ్చింది, సౌందర్యము వచ్చింది, అది లేచినిలుచుంది. పాదాలపైని వాలింది. పాదాలను కౌగలించుకొంది. ముద్దు పెట్టుకొంది. ఓహో, ఓహో, ఏమి నాతండ్రిపాదముల మహత్తు. రాతిని నాతిని చేసినవి నా తండ్రిదివ్యపాదములు. 'నేను అహల్యను. నన్ను రక్షించవా తండ్రీ!' అని ఆ రాతినాతి పలికింది. నాతండ్రి చిరునవ్వుతో ఆమెను అనునయించాడు. ఏమి నాయనా, ఎంత దయ, నీకు ఎంతదయ!

ఎంతదయా కాకపోతే ఈ పాదములను గుహుడికి ప్రసాదిస్తావా నాతండ్రీ! గుహుడు కడిగినపాదాలు, జనకుడు కడిగినపాదాలు నాకు ప్రసాదించావా, నా తండ్రీ! నాతండ్రికి ఎంతదయ! భద్రుడు ఎంత పుణ్యాత్ముడు! నా

తండ్రి పాదాలూ, నాతల్లి సీతమ్మ పసుపూ పారాణీ రాచిన పాదాలూ నెత్తిమీద పెట్టుకు కలకాలమూ మోస్తున్నాడు. నాతండ్రిపాదము లెంత శక్తిమంతములు! నాతండ్రిపాదాలను భరించినపాదుకలకు రాజ్యము లేల గల సామర్థ్యము వచ్చింది. పదమూడు సంవత్సరాల నుంచి రాజ్య మేలుతున్నవి నాతండ్రిపాదుకలు...

(శ్రీ)రాముడు

అమ్మా, శబరీ.

శ బ రి

నాయనా, నాతండ్రీ, పిలుస్తున్నావా? నా మీద ఎంతదయ! నా ఆశ్రమానికి దయచేసినావు!

(శ్రీ)రాముడు

నీగురువు లైన మతంగమహర్షులవా రెక్కడ ఉన్నా రిప్పుడు?

శ బ రి

నాతండ్రీ, తాము చిత్రకూటం వచ్చిన పిమ్మట నా గురువులవారు విమాన మెక్కి స్వర్గము దయచేశారు!

నాగురువుగారి అనుగ్రహము వల్లనే అవతార పురుషుల దర్శనం నాకు లభించింది.

అందుకోండి, నాముద్దుతండ్రులారా, అందుకోండి ఈ చందనం. కమ్మని పుష్పాడి కలిపిన గంధం, అందుకోండి.

[ శబరి ఉత్తరీయములు తీసి వారి దేహమునిండా గంధము పూస్తూ ]

ఇవిగో నాతండ్రిచేతులు. భక్తులను రక్షించే దీర్ఘబాహువులు. ఈచేతులతోనే నాతండ్రి మునిపుంగవులకు అభయ మిస్తాడు. ఇదిగో ఇది దక్షిణబాహువు. దీనిలోనే అమృతమూ హాలాహలమూ ఉందట. ఎంతటి చేతులు! సీతామహాదేవి కంఠాన మంగళసూత్రము కట్టిన దివ్య హస్తములా ఇవి! ఓహో ఏమి నాపుణ్యము! ఈచేతులతోనా నన్ను స్పృశించావు నా దేవా? నాతండ్రీ, భక్తులు ఒకచేత్తో పిలిస్తే వచ్చి రెండుచేతులతోనూ కౌగలించు కొంటావట నాతండ్రీ, ఈచేతులతోనేనా? నాకేసిచూస్తు న్నావా నాతండ్రీ! ఆహా ఏమి నానాయనగారికన్నులు! సూర్యచంద్రులా ఇవి! నాయనా, ఏవీ, నీకళ్లు చూచు కోనియ్యి.

ఇదిగో నాతండ్రి దేహము. కోమల దర్భాంకురాలను నిరసించే దేహము. నవమేఘశ్యామలమైన దేహము. ఆకాశమువంటి దేహ మిదా? కౌసల్య పొత్తిళ్లలో పెట్టి పెంచిన దేహమా ఇది! దశరథుని బాహువులలో పెరిగిన దేహమా ఇది!

నాతండ్రీ, నన్ను చూచి చిరునవ్వు నవ్వుతున్నావా? నవ్వులో నక్షత్రపుతళుకులు ఏలాగు ఉన్నవో!

ఓహో, నాతండ్రి నాకు సాక్షాత్కరించాడు. నా తండ్రిని నేను పూజిస్తున్నాను. నాతండ్రీ, నన్ను రక్షించు, నాతో మాట్లాడు. ఇదిగో ఆత్మసమర్పణము చేసుకొంటున్నాను. అహల్యాప్రాణదాతా! ఇదిగో మొక్కుకొంటున్నాను. జానకీమనోహరా! ఇదిగో నమస్కరిస్తున్నాను. భక్తజనపారిజాతా! ఇదిగో వందనము. నన్ను రక్షించవా, నాతండ్రీ, నారామచంద్రమూర్తీ!

శ్రీరాముడు

శబరీ, నా వెర్రితల్లీ, ఎంతటి నిర్మలహృదయమమ్మా నీది!

లక్ష్మణుడు

ఎంతటి ఆవేశం అన్నయ్యా, శబరిది! ఎంతభక్తి!

శ్రీరాముడు

తల్లీ, శబరీ! నీ గురువుగారి సేవ నీ వెంతకాలము చేశావు?

శ బ రి

జ్ఞానము వచ్చినప్పటినుంచీ నాగురువుగారికి పరిచర్య చేస్తున్నాను నాతండ్రీ! నా గురువుగారు వెళ్లుతూ నాకు నాఇష్ట దేవునిసంగతి చెప్పారు. అప్పటినుంచీ మిమ్మలిని మరవలేదు నాతండ్రీ!

అయ్యో! నా తండ్రి ఎంత శ్రమపడ్డారో! విసరండి రెక్కలు బాగా హంసల్లారా, విసరండి. నాతండ్రు లెంత శ్రమ తీసుకొన్నారో నాకోసం, నన్నుద్ధరించడానికి! ధరించండి, నాముద్దు దేవుళ్లు, ధరించండి—ఈ పూలదండలు, ఈమందారమాలలు, ఈ కుందమాలలు, ఈ తులసి మాలలు. నన్నుద్ధరించడానికి వచ్చారా!

[ పూలదండలు వారి మెడలనిండా వేయును. ]

ఈ ముసలిదానిమీద ఎంత ప్రేమ నాతండ్రులకు! ఈ సవరదాన్ని చూస్తే ఎంతఅభిమానం! శ్రమ తీర్చుకోండి నాదివ్యమూర్తులు, శ్రమ తీర్చుకోండి! రండి, నా చిన్న పక్షులు రండి. శ్రీరాములవారికి పాటలు పాడి శ్రమ తీర్చుదాము రండి.

[ నెమిళ్లూ, చిలకలూ, గోరువంకలూ, కోయిలలూ, హంసలూ బారులు తీరి నృత్యము చేస్తూ పాటలు పాడును. ఇద్రి పక్షుల వెనుక నుంచి వాటితో పాడును. శబరి సీతనములకు ముందు శ్రీరాములవారి పాదములు పట్టుతూ కూర్చుండి పాడును. ]

శ బ రి

పక్షు లన్నీ రామ, ఎవరికై పాడేను

పక్షులు, ఇద్రి

నీకొరకే, నీకొరకే, నీకొరకే.

శ బ రి

పుష్పాలసౌరభం ఎవ్వరికి శ్రీరామ,

పక్షులు, ఇద్రి

నీకొరకే, నీకొరకే, నీకొరకే.

శబరి

పండ్లలో మాధుర్య మెవరికొర కోయి రామ,

పక్షులు, ఇద్రి

నీకొరకే, నీకొరకే, నీకొరకే.

శబరి

ప్రకృతిసౌందర్యాతిశయ మెవ్వరికి రామ,

పక్షులు, ఇద్రి

నీకొరకే, నీకొరకే, నీకొరకే.

శబరి

భక్తకోటుల ఆత్మ లెవరి కోయీ రామ,

పక్షులు, ఇద్రి

నీకొరకే, నీకొరకే, నీకొరకే.

శబరి

వింటున్నావా నా తండ్రీ, పాటలు? విను, శ్రమ తీర్చుకో! మళ్లీ పాడండి......

పసరుటాకు రెక్కలోని భావ మేమి రామచిలుక!

చిలుకలు, ఇద్రి, శబరి

రామ కోదండరామ రామ శ్రీరామ రామ!

శ బ రి

వన్నెవన్నె పళ్లతీపి భావ మేమి రామచిలుక!

చిలుకలు, ఇద్రి, శబరి

రామ కోదండరామ రామ శ్రీరామ రామ!

శ బ రి

సృష్టి కింత కాంతి దేనితోడ వచ్చు రామచిలుక!

చిలుకలు, ఇద్రి, శబరి

రామ కోదండరామ రామ శ్రీరామ రామ!

శ బ రి

భక్తకోటి కొంగుబంగార మెవరు రామచిలుక!

చిలుకలు, ఇద్రి, శబరి

రామ కోదండరామ రామ శ్రీరామ రామ!

శ బ రి

రండి, నా కోయిలలు, రండి, భయము లేదు. పాడండి.

శ బ రి

పిలవవే కోయిలా, గొంతెత్తి రామ్ముణ్ణి

కోకిలలు, ఇద్రి

కోరామ కోరామ కోయి కోయి

శ బ రి

పాడవే కోయిలా, ప్రభువువారల గూర్చి

కోకిలలు, ఇద్రి

కోరామ కోరామ కోయి కోయి

శ బ రి

లోకమంతా నిండి ఉన్నవా రెవ్వరే

కోకిలలు, ఇద్రి

కోరామ కోరామ కోయి కోయి

శ బ రి

శ్రీరామకంఠాన్ని వినిపించు కోయిలా,

కోకిలలు, ఇద్రి

కోరామ కోరామ కోయి కోయి

శ బ రి

భక్తకోటులఆత్మ లెవరివే కోయిలా,

కోకిలలు, ఇద్రి

కోరామ కోరామ కోయి కోయి.

శ బ రి

నాతంద్రము లాలకిస్తున్నారా! ముసలిదాన్ని, తెలియని

దాన్ని, చదువు లెరుగనిదాన్ని క్షమించండి, స్వాము లారా, క్షమించండి. నన్ను కృతార్థురాలను చేయండి.

[ లేచి నిలబడి పోకదొన్నెలలో పళ్లు మొదలయినవీ, తామరదొన్నెలలో పాలూ, అరటిఆకుదొప్పలలో మధువూ, తెచ్చి శ్రీరామ లక్ష్మణులముందుంచి ]

ఆరగించరా, నాదివ్యమూర్తులు. ఆరగించండి, ఈఫల ములను. ఇవి కీరములు తెచ్చినవి, మధురములు; నేటివి, దోరవి.

శ్రీరామలక్ష్మణులు

ఇలా తే అమ్మా, ఇలా తే.

శ బ రి

అనుభవించండి, సుందరమూర్తులారా, ఈకందమూల ములు—మీకొరకై నేను సంతరించాను. అనుభవించండి. కీటకసంపర్కములేనివి, లేతవి, తియ్యటివి, ఇవిగో ఇప్ప పువ్వులు, తేనెలు ఓడుతున్నవి; గ్రహించండి, నా తండ్రులు, గ్రహించండి.

శ్రీరామలక్ష్మణులు

ఇలా తే అమ్మా, ఇలా తే.

శ బ రి

నాతపఃఫలములారా, ఆస్వాదించండి ఈ మధువు. మందార మాలతీ పద్మములనుంచి మీామీాద పాటలు పాడుతూ తేటులు గ్రహించినవి మీా కొరకు. ఆస్వాదించండి, నాయనలారా, నాతండ్రులారా, ఆస్వాదించండి.

శ్రీరామలక్ష్మణులు

ఇలా తే అమ్మా, ఇలా తే.

శ బ రి

దాహము తీర్చుకోండి, మహాస్వాములు, దాహము తీర్చుకోండి. ఇవిగో గోక్షీరములు. లేతపచ్చిక తిని పంపా జలము తాగి పురాణశ్రవణమందే కాలక్షేపము చేసిన కపిలగోవులు మీాకొరకై పొదుగులలోనుంచి స్రవియించినవి. ఈగోక్షురములు తాగండి, నాతండ్రులారా! నన్ను ధన్యాత్మురాలిని చేయండి; నాసపర్య లందుకోండి; నన్ను ఉద్ధరించరా, నాతండ్రులు!

శ్రీరామ లక్ష్మణులు

ఇలా తే అమ్మా, ఇలా తే. అనుభవిస్తాము, అనుభవిస్తాము.

[ శబరి వారికి అన్నీ అందించి శ్రీరామమూర్తి పాదములు పట్టుతూ ]

శ బ రి

పాడండి ఈమారు, నాచిన్న పక్షులారా, పాడండమ్మా! శ్రీరామచంద్రులవారు సంతోషిస్తారు; నా తండ్రులు సంతోషిస్తే నాకు లేని దేమిటి? పాడండమ్మా, పాడండి.

[ హనుమంతుడు శంఖము ఊదును. ]

నెమిళ్లు, ఇద్రి

నీలనీరదగాత్ర, నీరజనేత్ర,
శివతనూభవ పద చిహ్నితాంగులము,
వర్షోదయము మాకు భవదాగమంబు;
పర్జన్యగంభీర గర్జన బోలు
కంఠాన్ని విననిమ్మ, కరుణార్ద్రహృదయ;
హృదయాల నర్పించుచున్నాము మీకు;
శబరితో మస్తకాంజలి ఘటిస్తాము,
అభయం బొసంగ వయ్యా, దేవదేవ!

చిలుకలు, ఇద్రి

మృదుఫలలావణ్య భాసితమూర్తి,
పంచబాణుని దివ్యవాహనంబులము,
నిత్యవసంతంబు నీరాక మాకు;

ఫలరసమాధురీ భాషావిలాస,
నీపలు కాలించని మొక్కమారు;
నీవాక్కు లనుకరింపగ నిమ్ము మమ్ము;
శబరితో మస్తకాంజలి ఘటిస్తాము,
అభయం బొసంగ వయ్యా, దేవదేవ!

కోకిలలు, ఇద్దరి

కిసలయకోమలాంచిత దివ్యదేహా,
శ్రీపతిపుత్రున కాప్తమిత్రులము,
నీరాక మాకు వసంతంబు దేవ;
చూతపల్లవనేత్ర, సుకుమారగాత్ర,
నీరక్తనయనాలు మాచూపులకును
నిత్యలక్ష్యంబులై నిలువగా నిమ్ము;
చల్లనిచూపు ప్రసాదించవయ్య;
శబరితో మస్తకాంజలి ఘటిస్తాము,
అభయం బొసంగ వయ్యా దేవదేవ!

హంసలు, ఇద్దరి

శరదంబరసమాన సన్నుతమూర్తి,
బ్రహ్మదేవుని పాదపద్మద్వయంబు
మాపక్షయుగళంబుపై నాట్య మాడు.
నీరాక మాకు శరత్కాలశోభ;

స్వర్ణదీపద్మ సంకాశంబు లైన
నీపాదములు దిద్దు మాయానములను;
బిసరుహకాండాల బోలు బాహువులు
మ మ్మెల్లకాలంబు పోషించు దేవ;
శబరితో మ స్తకాంజలి ఘటిస్తాము,
అభయం బొసంగ వయ్యా దేవదేవ!

శబరి, ఇద్రి, పక్షులు

రావయ్యా దేవదేవా, స్వాగతంబు
రావయ్యా మామహాస్వామి, స్వాగతము
రావయ్యా లోకైకనాథ, స్వాగతము
రావయ్యా రామచంద్రా, స్వాగతంబు.

శ బ రి

ధన్య నైతిని ధన్య నైతిని
శ్రీరామచంద్రుని
దర్శనంబున ధన్యనైతిని
ధన్యనైతిని ధన్య నైతిని
ధన్యనైతిని రామచంద్రుని
దివ్యపదములు తలను దాలిచి
దివ్యనామము జిహ్వ నిలిపి

ధన్యనైతిని ధన్యనైతిని
శ్రీరామచంద్రుని
దర్శనంబున ధన్యనైతిని.

ఏమి తేజం బేమిసోయగము
నాముద్దులయ్యాది
ఎంత చక్కని దివ్యరూపంబు
ఏమి తేజం బేమిసోయగ
మెంతచక్కని దివ్యరూపము
కలవో లేవో మాటలా ఘను
ఘనశ్యామలరూప మెన్నగ
ధన్యనైతిని ధన్యనైతిని
శ్రీరామచంద్రుని
దర్శనంబున ధన్యనైతిని.

పావనంబై మారె దేహంబు
నాహృదయంబు
పావనంబై వెలుగు నిత్యంబు
పావనంబును నిత్యసంతో
షావహంబును ముక్తికాంతకు
తావలం బగురాఘువేంద్రుని
రూపసందర్శనము చేసి

ధన్యనైతిని ధన్యనైతిని
శ్రీరామచంద్రుని
దర్శనంబున ధన్యనైతిని!

ఏలుకొని పాలించవా స్వామీ,
నను గన్నతండ్రీ,
ఏలుకొనవా భక్తమందార!
ఏలుకొని పాలించ వయ్యా,
ఇనకులాగ్రణీ, మనవి చేకొని
తావకారుణ చరణరేణువు
నై జనించెద కనికరింపుము,
ధన్యనైతిని ధన్యనైతిని
శ్రీరామచంద్రుని
దర్శనంబున ధన్యనైతిని!

[ హనుమంతుడు శంఖము ఊదును. ]

ఆలకిస్తున్నారా, అవతారమూర్తులు, ముసలిదాని పాటలు; ఆరగిస్తున్నారా, అవతారమూర్తులు, ముసలిదానినైవేద్యం. ఎంతదయో! ఎంత విశాలహృదయమో, నాతండ్రులది! కరుణాసముద్రులు; భక్తపారిజాతములు; దీనబంధువులు.

శ్రీరాముడు

తమ్ముడూ, చూశావుటోయి, శబరి భక్తిశ్రద్ధలు!

లక్ష్మణుడు

ఇంతటి ఆవేశం, ఇంతటిభక్తీ, ఎక్కడా చూడలేదు అన్నయ్యా! ప్రకృతినంతా తనవశం చేసుకొని తనహృదయం నీవశం చేసింది.

శ్రీరాముడు

మహాభక్తుల లక్షణమే అది. — శబరీ, ఈఫలములు నీస్నేహితులకూ పక్షులకూ పంచిపెట్టమ్మా !

శబరి

నే చెప్పలేదూ, ప్రేమస్వరూపుడు, నాతండ్రనీ; రా, హనుమా, రా; ఇర్రీ, రా; రండి, పక్షుల్లారా, రండి. శ్రీరామచంద్రుడిపాదాలకు మొక్కుకోండి.

[ వారందరూ సాష్టాంగ పడుదురు. ]

కళ్లకు అద్దుకు తినండి ఆ మహాస్వామి ప్రసాదము ఇందండి.

[శబరీ, వారందరూ ఫలములను తిందురు.]

నాశరీరం పవిత్ర మైనది శ్రీరామచంద్రునిచూచుట వల్లా, పాదము లొత్తుటవల్లా, ప్రసాదం అనుభవించ డంవల్లా! ఇంతకీ నా మహాస్వాముల దయ! స్వామివారికి నమస్కారము చెయ్యండి. నా తండ్రిగారి పాదపద్మాలు ఎప్పుడూ మరవరుగదా! మరవకండమ్మా, మరవకండి. ఇంకోమారు నాతండ్రిపాదాలు కౌగలించుకొని వెళ్లండి.

[ మళ్లీ సాష్టాంగపడుదురు. పక్షులు వెళ్లి దూరముగా శ్రీ రాముని చూస్తూ నిలుచుండును. హనుమంతుడు పారిజాత తరు మూలముచేరును. ఇత్రి అతని సమీపమున నిలబడి శ్రీరామ లక్ష్మణు లను చూచుచుండును. ]

నామనోరథము నెరవేరింది; నా తండ్రులను మిమ్మ, చల్లనిమూర్తులను తనివి తీరగా చూస్తున్నాను.

శ్రీరాముడు

అమ్మా, శబరీ, ఈవనములో నీకు తపస్సు సరిగాజరుగు తూఉందా, మృగభయమూ రాక్షసభయమూ లేకుండా?

శ బ రి

మీఅనుగ్రహంవల్ల తండ్రీ, జరుగుతూ ఉంది. నాగురు వులవారిదయ, మీ అనుగ్రహం నాకు ఉంటే నాకు లేని

దేమిటి నానిధానమా, నాతండ్రీ? శ్రీరామనామస్మరణమే నాతపస్సు నాయనా; నేడు నాతపస్సు ఫలించింది, నాతండ్రులకు నామీద కటాక్షం ఉంది కాబట్టి.

శ్రీరాముడు

అమ్మా, శబరీ, ఈ ప్రాంతములందు రాక్షసులవల్ల మునులతపస్సుల కంతరాయము లేమీ కలుగడం లేదు గదా?

శ బ రి

అవతారపురుషులు నాతండ్రి! అవతారకార్యం చక్కబెట్టుతున్నారు. నాబోటి దీనురాండ్రను రక్షిస్తున్నారు. ఏమీ లేవు నాతండ్రీ. రాక్షసభయము లేదు.

శ్రీరాముడు

మీగురువు లైనమతంగమునుల పూజచేస్తున్నావా?

శ బ రి

చేస్తున్నా, నాయనా; చెయ్యను మరీ. నాగురువు లేగా నాఇష్టదైవతము నాకు ప్రత్యక్ష మయ్యేఉపాయం చెప్పారు. నిత్యమూ గురుపూజ చేస్తున్నాను తండ్రీ!

నాగురువులు ఇక్కడ యాగము చేశారు. చూపిస్తాను వస్తారా నాయనలారా, శ్రమలేదు కదా? నా గురువుల మహత్తు చూపిస్తాను రండి, నాతండ్రులు.

[ శ్రీరాముడూ, లక్ష్మణుడూ, శబరీ కుటీరము వైపు వెళ్లుదురు.]

ఇవిగో నాయనా, యాగవేదులు. వీటికిగొప్పమహత్తు ఉంది. తమకు తెలియని దేమిటి నాయనా! ఏదో ముసలి దానిమాటలు, కోపగించుకోకండి నాయనా !

శ్రీరాముడు

దూరముగా ఆ నీ రేమి టమ్మా?

శ బ రి

అవి సప్తసాగరములు నాయనా, నా గురువుగారి స్నానార్థమై వచ్చినవి. ఆయన సంకల్పమాత్రంచేత వచ్చి నవి తండ్రీ.

శ్రీరాముడు

ఈకావిబట్టలు శబరీ ?

శ బ రి

ఈ తడికావిబట్టలు పూజ్యులైన నా గురువుగారివే మహాస్వామీ! ఇవిగో పూలదండలు, ఏరీతిగా వాడకుండా

ఉన్నవో చూశారా నాయనా? వారిబట్టలకు తడి ఆర లేదు. వారి పూవులు వాడలేదు.

లక్ష్మణుడు

ఇన్ని సంవత్సరము లైనప్పటికీ?

శ బ రి

అవును, నాయనా, నాగురువులవారి తపఃప్రభావ మటువంటిది, చిట్టితండ్రీ!

శ్రీరాముడు

అంతటిగురువు కాబట్టే ఇంతటి భక్తురాలు అయింది ఈవిడ.

శ బ రి

నే నెంతపుణ్యము చేసుకోబట్టి మీ దర్శనలాభం నాకు కలిగింది మహాస్వామీ! మీరు రాబట్టి నా ఆశ్రమము స్వర్గతుల్య మైనది. మీ పాదధూళిచేత నా ఆశ్రమమూ, నేనూ, నా ఆశ్రితులూ అందరమూ పవిత్ర మయ్యాము దేవా! మా మహాస్వాములను దర్శించుకోబట్టి నాజన్మము ధన్య మైనది తండ్రీ! నా పుణ్యము పండినది, నాతపస్సు ఫలించింది, నాదేవా! మీపాదయుగ

శముపై భక్తి చెయ్యలేని దేమిటి నా తండ్రీ? నా కంత కంటె కావలసిన దేమిటి నాస్వామీ!

శ్రీరాముడు

అమ్మా శబరీ, నీసత్కారము మాకు నచ్చినది. నీ సపర్యలు మే మందుకొన్నాము. నీభక్తి గట్టులేని సముద్రం. దానిలో మమ్ము ముంచెత్తినావు!

శ బ రి

బహిరింద్రియాలకు సంతోషం కలిగించడానికి ప్రయత్నించాను, స్వామీ; హృదయానికి సంతోషం కలిగించడం నాకు వశ మౌతుందా రామా!

శ్రీరాముడు

బహిరింద్రియముల ద్వారా హృదయము తృప్తి చెందింది, శబరీ!

శ బ రి

ఇంక నాకుకావలసిం దేమిటి? నాస్వాములు సంతోషించారు! నాస్వాములు సంతోషించారు! నేను ధన్యను, ఇంతకీ శ్రీరామచంద్రులకు నామీద అమితవాత్సల్యం!

శ్రీరాముడు

అమ్మా శబరీ, నీఆశ్రమంలో పక్షులూ, జంతువులూ కాలవిరోధం లేకుండా నీకు తోడ్పడినవి. పక్షులు తమ స్వభావాలను కూడా మార్చుకొన్నవి. జంతువులు తమ వైరములు మానినవి. ఎంతటి తపశ్శాలిని వమ్మా నీవు!

శ బ రి

అంతా మీనామప్రభావమే, నాతండ్రీ, అంతా మీ దర్శనప్రభావమే, శ్రీరామచంద్రమూర్తీ! నా గురువుల వారి దయ, మీ కటాక్షం నా కుండగా నాకు లోటేమిటి కన్నతండ్రీ! నాలో మంచి ఏమైనా ఉంటే దానికి కారణం నాగురువుగారే శ్రీరామా!

శ్రీరాముడు

గురుభక్తి కలవారికి లోటేమి టమ్మా!

శ బ రి

శ్రీరామచంద్రా! మీ యెడల ఒక్క అపచారం చేశాను. నన్ను మన్నించాలి. తెలియని దాన్ని, మీరు కష్టసమయములో ఉండగా ఈఉత్సవము మీకు నచ్చునో నచ్చదో అని ఆలోచించకుండా.........

శ్రీరాముడు

నీభక్తిసారము తెలియ జేస్తున్న దీఉత్సవము శబరీ !

శ బ రి

నాయనా, ఆదుర్మార్గుడిచేతు లెట్లా ఆడాయో నా తల్లిని తీసుకొని పోవడానికి! నా చిట్టితల్లిని ఏమి కష్టాల పాలు చేస్తున్నారో ఆదుష్టరాక్షసులు! [ఏడ్చును.] నాతల్లి ఎక్కడుందో తెలిసిందా నాయనా!

లక్ష్మణుడు

ఇంకా తెలియలే దమ్మా!

శ బ రి

నాతల్లి ఏమికష్టాలపా లవుతోందో! నాతండ్రి కింత కష్టము తటస్థించనా! నాయనా, చూశావా, అడుగో ఋశ్యమూకపర్వతము. వాలి తరిమితే సుగ్రీవుడు ఆ కొండమీద ఉన్నాడు. నాయనా, అతని స్నేహము చెయ్యండి. మీకు తప్పకుండా కార్యసిద్ధి అవుతుంది. అబ్బాయీ, హనుమా, ఇలా రా, శ్రీరాములవారికి మొక్కుకో. [హనుమంతుడు వచ్చి శ్రీరామునకు మొక్కును.] నాయనా, శ్రీరామచంద్రా, ఇతడు హనుమంతుడు,

సుగ్రీవుడు నమ్మినబంటు; బుద్ధిమంతుడు. ఇతడు మిమ్మ సుగ్రీవుని దగ్గిరికి తీసుకు పోతాడు.

శ్రీరాముడు

[కన్నీళ్లు తుడుచుకొని] ఎంతమంచిదాన వమ్మా, శబరీ, నీవు!

శ బ రి

ఇర్రీ, రావే, శ్రీరామచంద్రులకు మొక్కుకోవే. [ఇర్రి అట్లు చేయును.] తెలియనిపిల్ల నాయనా, దీవించండి. [శ్రీరాముడు చేతులు తలపై చాపి దీవించును.] వెళ్లు, ఇర్రీ, వెళ్లు. హనుమా, అక్కడుండు నాయనా, అక్కడ ఇర్రిదగ్గర నిలబడు, శ్రీరామలక్ష్మణులను సుగ్రీవుడి దగ్గిరికి తీసుకు వెళ్లుదువు గాని. ఇర్రీ, హనుమా, శ్రీరామనామంమరచి పోకండమ్మా! నే వెడుతున్నాను. నేను వెడుతున్నా. [ఇర్రి కేసి చూచి] అయ్యో, వెర్రి తల్లీ, దిగులుపడి ఏడవ కమ్మా. నానాయనగారిని మరిచిపోకుండా ఉంటే నీకు ఏమీ లోటు ఉండదు. ఇంకోమారు వచ్చి మొక్కుకో. [ఇర్రి అట్లు చేయును.]

నే వెడుతున్నా నమ్మా, నే వెడుతున్నా.

[ శబరీ, శ్రీరామ లక్ష్మణులూ కుటీరములకు దూరముగా ఉత్త రపువైపునకు పోవుదురు. ]

ఇంద్రి

చూడు, హనుమా చూడు; ఎక్కడికి తీసుకు వెళ్లుతోంది శ్రీరామలక్ష్మణులను?

హనుమంతుడు

శబరి తన దేహాన్ని వదిలిపెట్టుతోంది. ఇంద్రీ, చూడు, చూడు!

ఇంద్రి

శ్రీరామచంద్రులను కౌగలించుకొంది. ఆయన పాదములు శిరస్సుమీద పెట్టుకొంది. ఆయన చేతులు పట్టుకొని తీసుకు వెడుతోంది. అదుగో, అక్కడ ఆగారు! శ్రీరాములవారికి ప్రదక్షిణం చేస్తూ ఉంది శబరి!

హనుమంతుడు

అదిగో, అదే చితి. చితి సమీపించారు. శ్రీరాములవారిచేయి వదల కుండానే చితిపై కెక్కింది.

ఇంద్రి

శ్రీరామమూర్తిపాదములవైపే చూపు!

హనుమంతుడు

మంటలు వస్తున్నవి. చితి కాలిపోతోంది!

ఇ ద్రి

ఏమిటి ఆపెద్దమంట? ఆఁ, అది మంట కాన ట్లున్నది.

హనుమంతుడు

మంట కాదు. ఆచితిలోనుంచి దివ్యస్త్రీ, అరుణ శరీర, కిరీటధారిణి, దివ్యమాల్యాంచిత, దివ్యాభరణ భూషిత, పైకి లేస్తోంది, లేస్తోంది. [హనుమంతుడు శంఖ మూదును.]

ఇ ద్రి

శ్రీరామచంద్రుని కాదివ్యస్త్రీ మొక్కు కొంటోంది.

హనుమంతుడు

అంతరిక్షాని కెగసిపోతోం దామె!

ఇ ద్రి

అదుగో, అదుగో, విమానం!

హనుమంతుడు

ఏమి పుణ్యశాలిని! ఆ విమానంలో మతంగ మహర్షి ఉన్నాడు. చూడు, చూడు, ఆమధ్య ఆతళుకు !

ఇ ంద్రి

మతంగుడు దివ్యస్త్రీని చేతితో పైకెత్తి తన పక్క కూర్చో బెట్టుకొన్నాడు. పైకి వెళ్లిపోతోంది విమానం!

హనుమంతుడు

అదృశ్య మైనది!— ఇంద్రీ, నే వెళతా, శ్రీరామ లక్ష్మణులను ఋశ్యమూకానికి తీసుకువెళ్లాలి.

ఇ ంద్రి

వెళ్లు; నా తండ్రులను జాగ్రత్తగా తీసుకు వెళ్లు. నేనూ నెమ్మదిగా వారివెనకే వస్తానులే; చాతకమునికిదంతా చెప్పాలి. [హనుమంతుడు వెళ్లును; ఇంద్రి కొంచెము తూర్పుగా నడవగా చాతకముని కానవచ్చును.]

విన్నావా, చాతకా!

చాతకముని

చూశా నమ్మా; ఈచిత్ర మంతా ఇక్కడ నిలబడి చూశాను. ఏ దమ్మా శబరిఆశ్రమము? నాకళ్లు చీకట్లు కమ్మినవా ఏమిటి?

ఇంద్రి

[వెనుకకు తిరిగి చూచి] చిత్రం! ఏది ఆశ్రమం! ఇంతట్లో మాయమైన దేమిటి! అంతా అడవి కమ్ముకొంది. సాగరాలు మాయ మయినవి!

చాతకముని

అదేమి టమ్మా ఆకొత్తకొండ?

ఇంద్రి

చిత్రం, చిత్రం! అది శ్రీరాములు కూర్చున్న ఉన్నతాసనం; శ్రీరామగిరి అయింది!

చాతకముని

అదేమి టాశబ్దం?

ఇంద్రి

చూడు, చూడు, పంపాసరస్సు గట్టు తెగింది! నీరు ప్రవహిస్తోంది! వెడుతోంది, వెడుతోంది! ఓహో ఏమిచిత్రం, ఏమిచిత్రం! శ్రీరామగిరిపాదము నంటి పారుతోంది.

చాతకముని

అదే, శబరి, ఇంద్రీ; ఆప్రవాహమే శబరి; సందేహం లేదు.

ఇ ర్రి

విన్నావా, చాతకా, శ్రీరాములవారు శబరికి వరం ఇచ్చిన ట్లున్నది.

చాతకుడు

ఏ మని?

ఇర్రి

ఆమె నిత్యమూ స్నానము చేస్తూఉండేపంపాసరస్సు ప్రవాహముగా మారగల దనీ, దానికి శబరి అనే పేరు వస్తుం దనీ, అది శ్రీరామగిరిపాదముల నాశ్రయించి ఉం టుందనిన్నీ.

చాతకుడు

ఆమె చిరజీవిని గదా! ఆమె కందువల్లనే భూలోక మందూ స్వర్గలోకమందూ కూడా శాశ్వతత్వము సిద్ధించింది.

ఇర్రి

ఇంకా విను చాతకా; శబరి మహాపవిత్రమైన ప్రవాహమై పవిత్రమైన గోదావరితో కలిసి ఉంటుం దెప్పు

డూను. శబరిమాహాత్మ్యమువల్లనే గోదావరి పవిత్రత ద్విగుణీకృత మైనది. గోదావరీ జలము సీతారాముల దేహములను కడిగి పవిత్రమైనదిగదా, వారు పర్ణశాలలో ఉన్నప్పుడు! శ్రీరామ పదధ్యానముచేతనూ, తత్పాద ములను సమ్మార్జనము చేయుటవల్లనూ శబరి పవిత్ర మైనది.

చాతకుడు

పాపఘ్నమైన శబరీగోదావరుల జలము మనుష్యులను తరింపజేస్తుం దన్న మాట! చూడు, తూర్పుగా చూడు, ఇంద్రీ!

ఇంద్రి

ఔరా! హనుమంతుడు శ్రీరామలక్ష్మణులను వీపు మీద పెట్టుకు తీసుకు వెళ్లుతున్నాడు.

చాతకముని

ఋశ్యమూకానికా?

ఇంద్రి

అవును.

చాతకముని

ఇ దంతా చూ స్తే సగుణ బ్రహ్మోపాసనకూడా మోక్ష సాధన మనిపిస్తోంది.

ఇ ర్రి

నీ దంతా ఒకగొడవ చాతకమునీ! ఇదంతా చూస్తే శ్రీరామభక్తికి సాధ్యము కాని దేదీ ఈలోకములో లే దనిపిస్తోంది. అప్పుడెప్పుడో పాట కావా లన్నావు. చాతకా, ఇప్పుడు నాతో కలిసి పాడూ!

చాతకముని

అలాగే, ఇర్రీ!

చాతకముని, ఇర్రి

సాదరం శబరీదత్త ఫలమూలాభిలాషిణే,
సౌలభ్యపరిపూర్ణాయ సత్త్వోద్రిక్తాయ మంగళమ్.
స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః,
గోబ్రాహ్మణేభ్యః శుభ మస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినో భవంతు.

[ తెర. ]

౧౯.౨౬

శ్రీ రామచంద్రార్పణమస్తు.